RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 203 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, ఫిబ్రవరి, 5, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 203 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday, February, 5, 2026 | PAGES : 8 RS : 4 /- |




## బలూచిస్థాన్‌లో మా బలగాలు

# చేతులెత్తేస్తున్నాయి

### పాక్ రక్షణ మంత్రి షాకింగ్ వ్యాఖ్యలు

- బీఎల్ఏ దాడుల్లో నలుగురు సెక్యూరిటీ సిబ్బంది సహా 80 మంది మృతి
- బలూచిస్థాన్ విస్తీర్ణం ముందు తమ సైన్యం బలైందన్న ఖవాజా ఆసిఫ్
- 12 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేసిన తిరుగుబాటుదారులు
- తిరుగుబాటులో పాల్గొంటున్న మహిళా ఫిదాయిలు

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో అతిపెద్ద రాష్ట్రమైన బలూచిస్థాన్‌లో వేర్పాటువాద సెంట్రల్ దాడులు మరోసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ నేషనల్ అసెంబ్లీలో చేసిన ప్రసంగం ఇప్పుడు చర్చనీయాంశమైంది. బలూచిస్థాన్ తిరుగుబాటుదారులను అణచివేయడంలో తమ భద్రతా దళాలు శారీరక వైకల్యంతో ఉన్నాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బలూచిస్థాన్ విస్తీర్ణం పాకిస్థాన్ మొత్తం భూభాగంలో 40 శాతానికి పైగా ఉందని, కానీ జనాభా మాత్రం చాలా తక్కువని ఆసిఫ్ పేర్కొన్నారు. ::ఒక నగరాన్ని నియంత్రించడం సులభం, కానీ ఇంత పెద్ద రా(ష్టాన్ని కాపాడటం చాలా కష్టం.



# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఫిబ్రవరి 4,తెలంగాణ దిశ :** తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు.దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు.



## మణిపూర్ కొత్త సీఎంగా

# కేమ్‌చంద్

**ఇంపాల్, ఫిబ్రవరి 4, :** మణిపూర్‌లో ఏడాదిగా కొనసాగుతున్నరాష్ట్రపతి పాలన త్వరలో ముగియనుంది. ఈ ఈశాన్య రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రిగా బీజేపీ నేత యుమ్నమ్ కేమ్‌చంద్ సింగ్ ఎన్నికయ్యారు. కుకీ, మైతీ జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడికిన రాష్ట్రంలో, బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. బీరేన్ సింగ్ సహా ఐదుగురి పేర్లు పరిశీలించిన తర్వాత కేమ్‌చంద్‌ను అధిష్ఠానం ఎంపిక చేసింది. దీంతో ఆయన మణిపూర్‌కు రెండో బీజేపీ సీఎం కానున్నారు.వచ్చే ఏడాది ఎన్నికలుజరగనున్నాయి. ఈశాన్య రాష్ట్రంలో మణిపూర్‌లో ఏడాదిగా కొనసాగుతోన్న రాష్ట్రపతి పాలన త్వరలోనే ముగిసి, ప్రజాస్వామ్య ప్రభుత్వం అధికారం చేపట్టనుంది. ఆరాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా యుమ్నమ్ కేమ్‌చంద్ సింగ్ (62) ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో కేమ్‌చంద్‌ను తమ నాయకుడిగా బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు.



# బిజెపి అభ్యర్థులకు బూస్ట్

## ప్రచారం చేయనున్న పవన్ కళ్యాణ్

**హైదరాబాద్, ఫిబ్రవరి4,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల7,8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు రామచందర్‌రావు.. పవన్ కల్యాణ్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ ఎన్నికలు సహా పలు కీలక అంశాలపై ముగ్గురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ తరఫున ప్రచారంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి, రామచందర్ రావు.. పవన్‌ను కోరారు. ఇందుకు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రామచందర్ రావు స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.



## బిజెపి అధ్యక్షురాలిగా..

# ఒక్క మహిళ లేదు

### రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ : రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వంపై రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. సభలో బుధవారం ఆయన మణిపూర్‌పై మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో 200 మంది చనిపోయారు. 70 వేల మంది నిరాశ్రయులయ్యారు. మణిపూర్‌ను ఓ మిలటరీ జోన్‌గా మార్చేశారు అని ఖర్గే ఆరోపించారు. ఈ సందర్భంగా ఖర్గే మోడీని ఎద్దేవా చేశారు. 'పోర్చుగల్ నుంచి భారతదేశానికి రావడానికి వాస్కోడిగామాకు 11 నెలలు పట్టిందని చరిత్ర చెబుతుంది.



## ముగ్గురు మంత్రులకు ప్రతిష్టాత్మకం

# ఖమ్మం

- ప్రచారంలో ముందున్న మంత్రి పొంగులేటి
- విభేదాలు రాకుండా జగ్రత్త పడ్డ అమాత్యులు

**ఖమ్మం,ఫిబ్రవరి4,తెలంగాణ దిశ :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ముగ్గరు మంత్రులకు ప్రతి ష్టాత్మకంగా మారాయి, డిప్యూటి సి ఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మలలు తమ ప్రాంతాల్లో పట్టు కోసం యత్నిస్తున్నారు. మంత్రి పొం గులేటి ప్రచారం ముందు న్నారు. మున్సిపల్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ ముగియడంతో పోటీలో ఉండే అభ్యర్థుల లెక్క తేలిం ది. చివరి రోజు ఆయా పార్టీలు తమ క్యాండేట్లకు బీ ఫామ్స్ అందజేయగా, టికెట్ ఆశించి భంగపడిన పలువురు నామినేషన్లు ఉపసంహరించుకున్నా రు. మిగిలిన వారు రెబల్స్ గా మారి బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలకు ఆయా పార్టీల గుర్తులు ఇవ్వగా, ఇండిపెండెంట్లకు ఆఫీసర్లు గుర్తులు కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇక రాఝకీయాలు వేడెక్కాయి. మంత్రి పొంగులేటి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచార ఉధృతి పెంచారు. ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలి టీల్లో ఒక్క చోట మాత్రమే వార్డు కౌన్సి లర్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఏదులాపు రం 15వ వార్డులో సీపీఎం, బీజేపీ అభ్యర్థులు తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి తమ్మినేని మంగతాయి ఒక్కరే పోటీలో నిలిచారు. దీంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవం అయింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లెందు, అశ్వారావు పేట మున్సిపాలిటీల్లో విత్ డ్రాల అనంతరం 106 డివిజన్లు, వార్డులకు 540 మంది బరిలో నిలిచారు.




## తెలంగాణలో భారీగా టైఫాయిడ్

# మరణాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4,తెలంగాణ దిశ :** టైఫాయిడ్ మరణాల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉండటం ఇప్పుడు పెను సంచల నంగా మారింది. దేశంలో టైఫాయిడ్‌తో ప్రాణాలు విడిచే ప్రతీ ఐదుగురిలో ఒకరు తెలంగాణకు చెందిన వారు అని ఆనివేదిక వెల్లడించింది. 2023లో దేశంలో మొత్తం 1,075 మంది టైఫాయిడ్ కారణంగా చనిపోగా.. అందులో 202 మరణాలు ఒక్క తెలంగాణలోనే నమోదయ్యాయని పేర్కొం ది. దేశవ్యాప్తంగా టైఫాయిడ్‌కు సంబంధించిన గణాంకాలు.. తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దేశంలో నమోదుఅ వుతున్న ప్రతీ 5 మరణాల్లో ఒకటి తెలంగాణ నుంచే ఉందని తాజాగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023లో టైఫాయిడ్ బారినపడి 202 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా దేశంలోని అన్ని టైఫాయిడ్ మరణాల్లో19 శాతం తెలంగాణ నుంచి ఉన్నట్లు ఆ రిపోర్ట్ చెబు తోంది. టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణాలు.. కలుషితమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్య సమస్యలు అని నిపుణులు చెబుతున్నా రు. అయితే టైఫాయిడ్ బారిన పడ్డ వారికి.. చికిత్సలో ఆలస్యం చేయడం వల్ల పేగులు దెబ్బతినడం వంటి ప్రాణాంతక సమస్య లు తలెత్తుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది.



## పులి జాడలతో జనం

# బెంబేలు

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**జనగామ, ఫిబ్రవరి4,తెలంగాణ దిశ :** పెద్దపులి సం చారం ఇప్పుడు మూడు జిల్లాల వాసు లను భయాందోళనకు గురి చేస్తోంది. సిద్దిపేట, యాదాద్రి, జనగామ జిల్లాల సరిహద్దుల్లో తిరుగుతున్నట్లుగా గుర్తించారు. జనగామ మండలంలోని సిద్దెంకి, పెంబర్తి, పెద్దరాంచర్లలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రచారం జరుగు తోంది. యాద్రాది భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ మీదుగా పెద్దపులి జనగామకు ప్రవేశించినట్లు రైతులు ఆటవీశాఖ, పోలీసులు సమాచారం అందించారు. దీంతో ఆధికారులు ఆయా గ్రామాల కు వెళ్లి పులి పాదముద్రలను సేకరిం చారు.

# నరేగా చట్టాన్ని కాపాడుకునేందుకు దేశ వ్యాప్త ఉద్యమం

- మోడీ ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికొడతాం
- ఫిబ్రవరి 25న దేశ వ్యాప్త ఆందోళనలు
- జాతీయ వికలాంగుల హక్కుల వేదిక (ఎన్ పిఆర్ డి) కేంద్ర కమిటీ సమావేశం నిర్ణయం



**హైదరాబాద్, ఫిబ్రవరి 04, (తెలంగాణ దిశ) :**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు ఫిబ్రవరి 25న దేశ వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్ పిఆర్ డి కేంద్ర కమిటీ సమావేశం నిర్ణయం చేసింది. ఈ రోజు ఢిల్లీలోని హెచ్ కె ఎస్ భవన్ లో ఎన్ పిఆర్ డి కేంద్ర కమిటీ సమావేశం జాతీయ అధ్యక్షులు గిరీష్ కీర్తి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. సమావేశాన్ని ఉద్దేశించి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో కొనసాగుతున్న బీజేపీ నేత్రుత్వంలో ఎన్ డిఏ ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాద విధానాలను వేగంగా అమలు చేస్తుందని, ప్రజల సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టు తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో మతోన్మాద భావ జాలన్నీ నిలిపేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశభక్తి గురించి గొప్పలు చెప్పే మోడీ సామ్రాజ్యవాదులకు దేశ సార్వభౌమాత్వాన్ని తాకట్టుపెడుతున్నారని అన్నారు. గ్రామీణ పేదలకు వంద రోజులు పని కల్పించేందుకు అమలు చేస్తున్న నరేగా చట్టాన్ని నిర్వీర్యం చేసి జి రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేస్తుందని అన్నారు. గ్రామీణ పేదల పొట్టగొట్టేందుకే వీబీ జీ రామ్ జీ చట్టం చేశారని అన్నారు. బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టిన కేంద్ర ప్రభుత్వం 120 రోజుల పనిదినాలు ఎలా కల్పిస్తారని అన్నారు. 2026-27 బడ్జెట్ లో వికలాంగుల అభివృద్ధి, సంక్షేమానికి నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం కన్పిస్తుందని అన్నారు. వికలాంగుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న మోడీ ప్రభుత్వం నిధులు కేటాయించకుండా పథకాలు ఎలా అమలు చేస్తారని అన్నారు. 2016 ఆర్ పిడబ్ల్యూడి చట్టం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందని అన్నారు. ఇందిరా గాంధీ పెన్షన్ పథకానికి 2012 నుండి కేంద్రం వాటా 300 ఇస్తుందని, వాటితో వికలాంగులు ఎలా బ్రతుకుతారని అన్నారు. పెన్షన్ పెంచాలనే ఆలోచన ఎందుకు చేయడం లేదన్నారు.ఓట్ల మీద ఉన్న శ్రద్ధ వికలాంగుల జీవితాలను మార్చడం పైన ఎందుకు లేదని అన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం అమలు చేస్తున్న ఎస్ ఐ ఆర్ వికలాంగుల పైన తీవ్రమైన ప్రభావం చూపుతుందని అన్నారు. ఎన్నికలప్పుడు వికలాంగుల ఇండ్ల వద్దనే ఓట్లు వేయిస్తున్న ఎన్నికల సంఘం, ఓటర్ వెరిఫికేషన్ కోసం మాత్రం వికలాంగులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నరు.దీని వలన దేశ వ్యాప్తంగా లక్షలాది మంది వికలాంగులు తమ ఓటు హక్కును కోల్పోతారని అన్నారు వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీలో ఉన్న నిబంధనలను సరళ తరం చేయాలని డిమాండ్ చేశారు. అలింకో సంస్థ ద్వారా తయారు చేయిస్తున్న పరికరాలలో నాణ్యత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ రూ. ఐదు వేలకు పెంచాలని కోరారు. దేశావ్యాప్త ఉద్యమం చేస్తామని హేచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 12 న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మె లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఎన్ పిఆర్ డి జాతీయ అధ్యక్షులు గిరీష్ కీర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ నంబు రాజన్, ప్రధాన కార్యదర్శి మురళీధరన్, ఉపాధ్యక్షులు యం అడివయ్య, సహాయ కార్యదర్శులు సామ్య గంగూలీ, రిషికేష్, కోశాధికారి చక్రవర్తి, జాతీయ కమిటీ సభ్యులు కె. వెంకట్, ఆర్ వెంకటేష్, జె. రాజు, రంగప్ప, రాజన్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



## పదే పదే భిక్షాటనకు ప్రేరేపించిన తల్లిదండ్రుల రిమాండ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 04 (తెలంగాణ దిశ) :** చిన్నారుల చిరునవ్వుల వెనుక దాగున్న విషాదాన్ని దూరం చేసి, వారికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసులు ముందడుగు వేశారు. మహాత్మా గాంధీ వంటి మహనీయుల వేషధారణను భిక్షాటనకు ముసుగుగా వాడుకుంటూ, పసిపిల్లల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్న తీరుపై సైబరాబాద్ పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల ఐదుగురు (5) మైనర్ బాలలు సైబర్ టవర్ జంక్షన్ వద్ద ఇదే రీతిలో భిక్షాటన చేయిస్తుండగా సైబరాబాద్ పోలీసులు వారిని క్షేమంగా రక్షించారు. పిల్లల ప్రాణాలను పణంగా పెట్టి వారిని పదే పదే భిక్షాటనకు ప్రేరేపించిన తల్లిదండ్రులపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, వారిని జైలుకు పంపారు.లి రక్షించిన పిల్లలకు బాలల సంరక్షణ సంస్థల సహకారంతో పునరావాసం కల్పించి, వారికి కొత్త జీవితాన్ని అందించామని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రద్దీగా ఉండే రోడ్డు జంక్షన్ల వద్ద చిన్నారులకు మహాత్మా గాంధీ వేషం వేసి, ఒళ్లంతా రంగులు పూసి వారిని భిక్షాటన చేయిస్తున్నా ఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయన్నారు. కేవలం డబ్బు సంపాదన కోసం కన్నవారే తమ పిల్లల హక్కులను కాలరాస్తూ, వాహనాల మధ్య వారిని ప్రమాదంలోకి నెట్టడంపైఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులతో భిక్షాటనకు చేయించచడం చట్టరీత్యా నేరం. అది తల్లిదండ్రులైనా, సంరక్షకులైనాసరే..చట్టం నుండి తప్పించుకోలేరని డీసీపీ స్పష్టం చేశారు. రంగుల వల్ల కలిగే శారీరక ఇబ్బందులు, రద్దీ ప్రాంతాల్లో ఉండే ప్రాణాపాయం పిల్లల మానసిక వికాసాన్ని దెబ్బతీస్తాయని' ఆమె పేర్కొన్నారు. పిల్లలు బడిలో ఉండాలి.. భిక్షాటనలో కాదు అనే నినాదంతో పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. లిఇలాంటి ఘటనలు మీ కంటపడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు గానీ సమాచారం అందించాలని సైబరాబాద్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణలు వెంటనే జారీ చేయాలి



- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, (తెలంగాణ దిశ) :**జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన 9, 10వ తరగతి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లు అందించేందుకు అవసరమైన కుల, ధృవీకరణ పత్రాల నమోదు విషయంలో ప్రభుత్వ, ప్రైవేటల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఈఓ విజయ కుమారి, ఎల్ డిఎం శివ ప్రసాద్ లతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు కోసం ఎస్సీ విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణలు వెంటనే జారీ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ ప్రక్రియలో నమోదు నుండి జారీ వరకు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, అదే విధంగా సంబంధిత తహసీల్దార్లతో సంప్రదించి ధృవపత్రాల జారీలో జాప్యం జరుగకుండా చూడాలని తెలిపారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్, పోస్టల్ అకౌంట్ తెరిపించడంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముందుగా జాప్యంలేకుండా స్థానిక విద్యార్థులకుల, ఆదాయ ధృవీకరణలు పెండింగ్ లో లేకుండా చూడాలని అదేశించారు. పోస్టాఫీస్ లో 10 సంవత్సరాలు నిండిన విద్యార్థుల పేరు మీద వంద రూపాలయలతో అకౌంట్ ఓపెన్ చేసి స్కాలర్ షిప్ కొరకు అకౌంట్ వివరాలు అనుసంధానం చేయాలని, ఈ అకౌంట్ తెరవడానికి ఆధార్, ఫోన్ నంబరు ఉంటే చాలని వివరించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లోని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10వ తరగతి విద్యార్థులు అర్హులు, కుటుంబ ఆదాయంరూ. 2.5 లక్షల లోపు ఉండాలాన్నారు. ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణలతో పాటు బోనఫైడ్, పాస్ పోర్టు సైజ్ ఫోటో బ్యాంక్ అకౌంట్, పోస్టల్ అకౌంట్ కలిగి ఉన్న విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్ లో ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సందేహాలకు అదనపు కలెక్టర్ సలహాలు, సూచనలు అందించారు.



## అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయాలి



- జోనల్ కమిషనర్ ను కోరిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 04, (తెలంగాణ దిశ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కోరారు. బుధవారం శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే తో శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారుల కు ఆదే శాలు ఇవ్వాలని కోరారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ





**కుషాయిగూడ, ఫిబ్రవరి 04, (తెలంగాణ దిశ):**ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (జమ్మిగడ్డ) ఆధ్వర్యంలో బుధవారం క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఉమాగౌరి ఆదేశాల మేరకు క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే పూర్తిగా నయం చేసుకోవచ్చని ప్రజలకుఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ క్యాన్సర్ అనగానే భయపడాల్సిన అవసరం లేదు. నిర్లక్ష్యం వదిలి, లక్షణాలను తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాలను కాపాడుకోవచ్చునని సూచించారు. కుషాయిగూడ పీహెచ్‌సీలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనుమానాస్పద కేసులను మల్కాజిగిరి ఏరియా హాస్పిటల్, జిల్లా క్యాన్సర్ సెంటర్, 350 ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రికి రిఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. గుట్కా, తంబాకు, పొగాకు, పాన్‌మసాల వాడకం వల్ల నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రొమ్ములో గడ్డలు, కఠినత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సత్యవతి, కుషాయిగూడ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్‌రమాదేవి పద్మ, డాక్టర్లు మధులిక, ప్రసన్న,శివాజీ, ప్రకాష్‌తో పాటు సిబ్బంది కవిత, సుశీల, అశోక్, ఉమాపతి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ మేడ్చల్ మల్కాజిగిరి అడ్వకేట్లు పి. గోపాల్ రెడ్డి, శంకర్‌పల్లి సంతోష్ కుమార్, పేర్ల ధనంజయ, ఎండీ సమదుల్లా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ అందజేత





**ఉప్పల్, ఫిబ్రవరి 04, (తెలంగాణ దిశ):**ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2.5 లక్షల ఎల్ఓసీని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం బాధితుడికి అందజేశారు. కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లాపూర్‌కు చెందిన జి. రాముకు రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం మా బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయం సకాలంలో అందేలా చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయంరాము చికిత్సకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సద్గుణ, మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, నరసింహా, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రెండు ప్రెస్ క్లబ్ లు కలవడం శుభ పరిణామం

- కాప్రా ప్రెస్ క్లబ్ కోర్ కమిటీ ఎన్నిక



**కాప్రా,ఫిబ్రవరి 04, (తెలంగాణ దిశ) :**కాప్రాలోని రెండు ప్రెస్ క్లబ్ లు ఒకటయ్యాయి. బుధవారం ప్రెస్ క్లబ్ లో రెండు ప్రెస్ క్లబ్ ల ముఖ్యులు సమావేశమయ్యారు. కోర్ కమిటీని ఎన్నుకున్నారు. 8 మంది సభ్యులతో ఎన్నికైన కోర్ కమిటీ ఈనెల 9వ తేదీన సమావేశమై ప్రెస్ క్లబ్ విధివిధానాలను నిర్ణయిస్తుంది. అనంతరం సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించారు. కోర్ కమిటీ నిర్ణయానికి సభ్యులందరూ కట్టుబడి ఉండాలని తీర్మానించారు. కోర్ కమిటీ సభ్యులుగా సహదేవచారి, మెరుగు చంద్రమోహన్, జ్యోతిర్మయచారి, బెలిదే అశోక్, సత్యనారాయణ,వేములశంకర్,కడియాల రమేష్, శనిగరం అశోక్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు కేసి మోహన్, శ్రీనివాస చారి,సురేష్, లక్కిడి బాల్ రెడ్డి, పటేల్ నరసింహ, జి. చంద్రమౌళి, ప్రశాంత్, దొమ్మాటి కిరణ్ కుమార్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన కోడిగ్రుడ్డు ధర

నాన్‌వెజ్ ప్రియులకు ఇది బ్యాడ్‌న్యూస్ అనే చెప్పవచ్చు. ఇప్పటికే కోడి గుడ్ల ధరలు పెరుగుతోండగా.. దానితో పాటు చికెన్ ధరలు కూడా భగ్గుమంటున్నాయి. త్వరలో క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి లాంటి ప్రధాన పండుగలు వస్తుండటంతో వివిధ ప్రాంతాలకు కోళ్ల సరఫరా పెరిగిపోయింది. దీంతో డిమాండ్ కారణంగా చికెన్ ధరలు పెరిగిపోతున్నాయి. దాణా ఖర్చులు పెరుగడంతో కోళ్ల ఫామ్స్ నిర్వహణ కూడా యజమానులకు కష్టంగా మారిపోయింది. దీంతో ధరల పెరుగుదలకు ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు. గుడ్లు, చికెన్ ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల ఇంటి ఖర్చు పెరుగుతోంది. దీంతో పండుగ వేళ సామాన్యులకు భారం తప్పడం లేదు. మరికొన్ని రోజుల పాటు ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని తెలుస్తోంది.నెల క్రిందట గుడ్డు ధర రూ.5 ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ.3 పెరిగి రూ.8కి చేరుకుంది. హోల్‌సెల్ మార్కెట్లో రూ.7.50గా ఉండగా.. రిటైలర్లు రూ.8కి విక్రయిస్తున్నారు. ఇక నాటుకోడి గుడ్డు ధర రూ.15 పలుకుతోంది. ఇక వీటితో పాటు చికెన్ ధరలు కూడా అమాంతం పెరిగాయి. నెలలోనే రూ.100 మేర కేజీ చికెన్ ధర పెరిగింది. నెల క్రితం రూ.190 నుంచి రూ.200 మధ్య కేజీ చికెన్ ధర కొనసాగింది.

# సంపాదకీయం

## న్యాయమూర్తులపై పని ఒత్తిడి

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అసవరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి. కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేందప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్నయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.

# ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ కు బ్రహ్మరథం







**ఎల్లంపేట్, ఫిబ్రవరి 04, (తెలంగాణ దిశ) :**ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మేడ్చల్ నియోజకవర్గం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రాజా బొల్లారం, రాజా బొల్లారం తండా, ఘన్ పూర్, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ రోడ్డు షోలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.అనంతరం ఆయా గ్రామాలలో కార్నర్ మీటింగులు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీనే సరైన ఎంపిక అని పేర్కొన్నారు. ఈకార్యక్రమాలలో ఎల్లం పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పార్థివలింగ ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ





**మల్లాపూర్, ఫిబ్రవరి 04, (తెలంగాణ దిశ) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ భవాని నగర్ కంఠ మహేశ్వర స్వామి దేవస్థానంలో పార్థివలింగ ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శివభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సద్భావనలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మల సుదర్శన్ గౌడ్, అమ్మల గోపాల్ గౌడ్, జైపాల్, మహేందర్, భాస్కర్, మహేష్, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 8 ఏళ్ల పాటు ఒంటరి పోరాటం చేసిన శివరంజని

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**పట్టువదలని విక్రమార్కుడి కథలు మనం చిన్నప్పుడు చదువుకిని ఉంటాం.. కానీ హైదరాబాద్‌కు చెందిన పిల్లల వైద్యురాలు శివరంజని సంతోష్ చేసిన పోరాటం.. దేశ ఆరోగ్య విభాగాన్ని కదిలించింది.

సమాజపు ఆరోగ్య పరిరక్షణ కోసం, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం కోసం గళం వినిపించిన ఆమె ప్రయ త్నాలు ఫలాన్నిచ్చాయి. ఆమె సాధించిన విజయం ఇప్పుడు దేశవ్యా ప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. భారత ఆహార భద్రతా ప్రమా ణాల ప్రాధికార సంస్థ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఫుడ్ సేఫ్టీ కమిషనర్లు మరియు లైసెన్స్ అధికారి?లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది: "ఇకపై ఎలాంటి ఫుడ్ ప్రొడక్ట్స్‌పై అనే పదాన్ని వాడకూడదని నిర్దేశించింది.

ఇందుకోసం హైదరాబాద్‌కు చెందిన శివరంజని 8ఏళ్లపాటు పోరాటం చేశారు. ఆమె పోరాటం ఫలించి ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ ఫిల్మ్ నగర్ ప్రాంతంలో చిన్నపిల్లల క్లినిక్ నిర్వహిస్తున్న డాక్టర్ శివరంజని. లేబుల్‌తో టెట్రా ప్యాక్‌లలో విక్రయిస్తున్న ఎనర్జీ డ్రింకులు ఆరోగ్యానికి హానికరం అని గుర్తించారు. వాటి విక్రయాలు ఆపేయాలని... పేరు తీసేయాలని ఆమె డిమాండ్ చేస్తూ..వచ్చారు. దీనిపై 8ఏళ్ల పాటు సుదీర్ఘంగా పోరాటం చేశారు. ఎట్టకేలకు అక్టోబర్ 14న అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్డర్ వచ్చిన వెంటనే డాక్టర్ శివరంజనీ భావోద్వేగానికి గురయ్యారు. 8 ఏళ్లపాటు తాము ఎంత పోరాటం చేసిందీ తలుచుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. "ఇది నాకు చాలా పెద్ద రిలీఫ్‌గా ఉంది. ఇన్నేళ్ళుగా ప్రైవేటు కంపెనీలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాయి. అసలు అనేది ప్రాణాలు కాపాడే ఔషధం. దీన్ని తప్పుడు లేబులింగ్, వక్రీకృత మార్కెటింగ్ ద్వారా సంప్రదించి, అసలు దీన్ని తీసుకుంటే ? ముఖ్యంగా పిల్లలకు, పెద్దలకు డయేరియా మరింత ముదిరేలా చేస్తుంది. ఈ అవినీతి మీద పోరాటం ఇప్పుడు ఫలితాన్నిచ్చింద"న్నారు. అధిక చక్కెరవున్న డ్రింక్స్ ను అనే పేరు ద్వారా ప్రజలకు అమ్మడమే కాకుండా, ఔషధాలుగా ప్రచారం చేశారు.

"ఒకవైపు మన దేశంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో 13% మరణాలకు డయేరియా కారణమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పేరుతో పిల్లలకు తప్పు సమాచారం ఇచ్చిన వారిని ఎలా క్షమించ గలం?" అని డా. శివరంజని ప్రశ్నించారు.ప్రపంచవ్యాప్తంగా అనేది చికిత్స కోసం ఉపయోగించే ప్రత్యేకమైన ఫార్ములా. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ చేసిన ఫార్ములా ప్రకారం

లీటర్‌కు 2.6 గ్రాములు సోడియం క్లొరైడ్, 1.5 గ్రాముల పొటాషియం క్లొరైడ్, 2.9 గ్రాముల సోడియం సిట్రేట్, 13.5 గ్రాముల డెక్స్ట్రోస్ ఉండాలి. ఇది డయేరియా వంటి పరిస్థితులలో భద్రతగా శరీరాన్ని రక్షించడానికి, ఒత్తిడిని తగ్గించడానికే కేటాయించారు. శరీరం నీరసించిపోయి నప్పుడు.. లవణాలను ఎక్కువుగా కోల్పోయి నప్పుడు వైద్యులు దీనిని సిఫారసు చేస్తారు. కానీ ఇదే పేరుతో మార్కెట్‌లో చాలా ఎనర్జీ డ్రింకులు వచ్చేశాయి. పేరుతో ఎనర్జీ డ్రింక్స్, ఇతర తేనె/ఫ్రూట్ బేస్డ్ డ్రింక్స్ అమ్ముతున్నారనే విషయం డాక్టర్ శివరంజని గమనించారు. ఈ డ్రింక్‌లలో చక్కెర అధికంగా ఉండడం, అసలు ఔషధానికి అవసరమైన సంతులిత లవణాలు ఉన్నదీ లేదో తెలియదు. కొన్ని ప్యాకెట్ల లీటర్‌కు 120 గ్రాముల కంటే ఎక్కువ చక్కెర! అలాంటి డ్రింక్‌లు అసలు డీహైడ్రేషన్ ఉన్న చిన్నారులకు మరింత ప్రమాదకరం.ప్రమాదకరమైన చెక్కర పానీయాలన్నీ పేరుతో అమ్మకాలు చేయడంపై నేరుగా పోరటానికి దిగారు శివరంజని..!మొదట్లో ఆమె, సోషల్ మీడియా వేదికల ద్వారా ఈ మోసాన్ని తేల్చుకునే ప్రయత్నం చేశారు. అందరినీ హెచ్చరించారు, "మీరు పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టవద్దు." యధేచ్ఛగా కంపెనీలు అని ప్రచారం చేసే ఉత్పత్తులను నిలిపేయాలని కోరారు. రెగ్యులేటరీ ఆధికారి దగ్గర స్పందన రాలేదు. చివరకు ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నించారు. అక్కడ కూడా అనుకున్నంత స్పందన లేదు. 2022లో తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. మొదట కోర్టు ఆమెతోఏకీభవించింది. 2022 ఏప్రిల్‌లో ఫేక్ ఎనర్జీ డ్రింక్స్‌పై ఔషధ ట్యాగ్ వేయడాన్ని నిషేధించింది. కానీ, కొన్ని నెలలకే వెనకడుగు వేసింది. 'ఈ డ్రింక్ డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలకు అనుగుణమైన ఔషధం కాదు' అనే డిస్క్లెయిమర్‌తో బ్రాండ్‌ను తిరిగి అనుమతించింది.

ఫార్మా జెయింట్స్ ఏదో ఒక రూపంలో తనను ఓడించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుసుకున్న శివరంజనీ పోరాటాన్ని మరింత తీవ్రం చేశారు. ఈసారి కేంద్ర ఆరోగ్యశాఖ బ్రాండ్ ఎనర్జీ డ్రింకులు తయారు చేస్తున్న సంస్థలను పార్టీలను చేస్తూ మరో పిల్ వేశారు. ఆమె పోరాటం ఫలించి అక్టోబర్ 14న తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రమాణాలకు లోబడి లేనటువంటి ఒక్క ఉత్పత్తి కూడా ట్యాగ్ వాడరాదు. పేరు, ట్రేడ్‌మార్క్, బ్రాండ్లలో ఉపయో గించినా నిబంధనలకు విరుద్ధమే. అని ఆదేశాలిచ్చింది. ఇప్పటిదాకా చేపట్టిన డాక్టర్ శివరంజని పోరాటం ద్వారా దేశవ్యాప్తంగా వేల కొలదిగా చిన్నారులకు, వారికి పట్టిన తల్లిదండ్రులకు అండగా నిలిచారు. ఒక్క మహిళ నిరల్లాడిన దీర్ఘకాల పోరాటం భారత ఆరోగ్య రంగాన్ని మారుస్తూ, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.డాక్టర్ శివరంజని పోరాటం, ఫార్మా కంపెనీలను ఎదుర్కొని ఆమె చూపించిన తెగువ.. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో చారిత్రక స్థానం సంపాదించాయి. ముఖ్యంగా సరైన అవగాహన లేక.. మెడికల్ షాపుల్లో అమ్ముతున్న అధిక చెక్కర కలిగిన ఎనర్జీ డ్రింకులను కొనుగోలు చేస్తూ.. పిల్లల ఆరోగ్యాన్ని చేతులారా చెడగొట్టుకుంటున్నారు

# అమెరికాలో నో కింగ్స్ ఉద్యమం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనపై ఏడాది తిరగకుండానే అమెరికాన్లు తిరుగుబాటు షురూ చేశారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. మొదటి రోజు నుంచే సంచలన నిర్ణయాలు. అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు జారీ చేస్తూ అందరిలో భయం సృష్టించారు. రోజురోజుకూ తన పరిధిని మించి నిర్ణయాలతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు నిత్యం భయప డుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వ్యతిరేక శక్తులు పెరుగుతున్నా యి. తన నిర్ణయమే ఫైనల్ అన్నట్లు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇదే తరుణంలో ట్రంప్ వేధింపులతో విసిగిపోయిన అమెరికన్లు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టారు. అక్టోబర్ 18న అమెరికా అంతటా, అలాగే మిత్ర దేశాల్లోనూ 'నో కింగ్స్' పేరుతో భారీ నిరసనలు జరిగాయి. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు.. రాజ్యాధికారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఉద్యమంగా నిరసనకారులు పేర్కొంటున్నారు. దాదాపు 2,700 నగరాల్లో ఆందోళనలు జరగడం అమెరికా అధ్యక్షుడిపై వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఇందులో సుమారు 70 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి ప్రేరణ.. 2016లో ప్రారంభమైన 'ఇండివైజబుల్' అనే సంస్థ నుండి వచ్చింది, ఇది మొదట ట్రంప్ అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడింది. ఇప్పుడు, వేలాది సంస్థలు కలిసి ఈ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, టీచర్స్ ఫెడరేషన్, మూవ్ ఆన్ వంటి సంస్థలు ఇందుకు తోడ్పడుతున్నాయి. తాజాగా ఉద్యమకారులు.. ఒక కొత్త సూత్రాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో కనీసం 3.5 శాతం ప్రజలు స్థిరంగా వీధుల్లోకి దిగితే ప్రభుత్వం మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది ఎరికా చెనోవెత్, మారియా స్టీఫెన్ వంటి రాజకీయ శాస్త్రవేత్తల పరిశోధన ఆధారంగా రూపొందించారు. ఈ సిద్ధాంతం ఉద్యమానికి శాస్త్రీయ చట్టబద్ధతను ఇచ్చినా, దానికీ పరిమితులు ఉన్నట్టు నిపుణులు కూడా సూచిస్తున్నారు.ప్రజలు, స్వతంత్ర సంస్థలు ట్రంప్‌పై అనేక ఆరోపణలు చేస్తున్నారు. పాలనా తీరుపై అభ్యంతరాలు చెబుతున్నారు. వలసదారుల నిర్బంధం, బహిష్క రణను వ్యతిరేకిస్తున్నారు. రాజ్యాంగ సంస్థలపై ఆధిపత్యం చెలాయిం చడాన్ని నిరసిస్తున్నారు. నేషనల్ గార్డ్స్‌ను నగరాలకు నియమించడాన్ని తప్పు పడుతున్నారు. ప్రజా ధనాన్ని తన సొంత అవసరాలకు వాడుకో వడంపై మండిపడుతున్నారు. కోర్టుల తీర్పులను లెక్కచేయకపో వడంపైనా జనాగ్రహం పెల్లుబిగుస్తోంది. పెట్టుబడిదారుల అనుకూల ఆర్థిక విధానాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నట్లు అమెరికన్లు భావిస్తున్నారు. ఈ చర్యల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కుదేలవ డంతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వినియోగదారులపై విపరీమైన భారం పడుతోంఇక నిరసనలపై ట్రంప్ స్పందిస్తూ.. 'వాళ్లు నన్ను రాజు అంటున్నారు, కానీ నేను కాను' అని ట్రంప్ వ్యాఖ్యానించినప్పటికీ, ఆయన స్వయంగా షేర్ చేసిన ఏఐ వీడియో ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు దారితీసింది. ఆ వీడియోలో ఆయనను రాజుగా చూపిస్తూ నిరసనకారులపై దూషణ చేయడంపై జనం మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈవీడియో ద్వారా అధ్యక్షుడి భాషను కాకుండా, అహంకారంగా ప్రజలు భావిస్తున్నారు.ట్రంప్ పెట్టిన ప్రారంభ హెచ్చరిక రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై సైకాలజికల్ ప్రెజర్ సృష్టించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్‌కు అత్యాధునిక దాడి సామర్థ్యమున్న క్షిపణులు అందిస్తామని చెప్పడం ద్వారా అమెరికా మళ్లీ విధేయత చూపించే ప్రయత్నం చేసింది. అయితే ఆ ప్రకటన తర్వాత మాస్కో నుంచి తీవ్రమైన హెచ్చరికలు వచ్చాయి. "ఉక్రెయిన్కు క్షిపణులు ఇస్తే, రష్యా?అమెరికా సంబంధాలకు తిరిగిపోని నష్టం జరుగుతుంది" అని పుతిన్ స్పష్టంగా వార్నింగ్ ఇచ్చాడు. దెబ్బకు ట్రంప్ వెనక్కు తగ్గారు. ఓవల్ ఆఫీసులో ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ?కతో సమావేశమైతో మహాక్ క్షిపణుల అంశంపై మాట్లాడారు. జెలెన్స్కీ?క, "అవి లభిస్తే పుతిన్ శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకుంటాడు" అని అభిప్రాయపడ్డారని అమెరికా మీడియా పేర్కొంది. కానీ ట్రంప్ మాత్రం "ప్రస్తుత సమయంలో అమెరికా నిల్వలను తగ్గించలేను. నా ప్రాధాన్యం యుద్ధాన్ని ముగించడం" అని స్పష్టంగా చెప్పారని సమాచారం. ఈ అభిప్రాయం ఆయన కొత్త విధానంగా భావిస్తున్నారు. పుతిన్‌తో జరిగిన ఇటీవల భేటీ కూడా ఈ మార్పుకు కారణమని వాస్తవాలు సూచిస్తున్నాయి. ట్రంప్, రష్యా సహకారం లేకుండా ఉక్రెయిన్ శాంతి సాధ్యం కాదనే నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఆయుధాలు పంపడంపై కాకుండా శాంతి చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.

దీని వెనుక మరో అంశం కూడా ఉంది. అమెరికా అంతర్గత రాజకీయ ఒత్తిడి. కాంగ్రెస్‌లో కొందరు సెనేటర్లు యుక్రెయిన్‌కు ఆయుధాలు పంపడాన్ని వ్యతిరేకిస్తున్నారు. టంప్ పదే పదే మాట మార్చుతున్నారని విమర్శలు వస్తున్నా, ఆయనకు ఇది ఒక ప్రతిస్పందనాత్మక దౌత్యతంత్రం కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. హెచ్చరికల ద్వారా రష్యాను భయపెట్టే ప్రయత్నం చేస్తూ, చివర్లో వెనక్కు తగ్గడం ద్వారా శాంతి ఆదిపత్యం చూపే వ్యూహం అవుతుందేమో అన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే ఈ యూటర్న్ ఆయన విశ్వసనీయతకు దెబ్బతీస్తోంది. ప్రపంచ నేతగా సామరస్యానికి బదులు అయోమయం సృష్టిస్తున్నారనే విమర్శలు పెరుగుతున్నాయి.

# పెట్టుబడులకు విస్తరణకు పరిశ్రమలు వెనుకాడొద్దు

దేశంలో పెట్టుబడులకు, సామర్థ్యాల విస్తరణకు పరిశ్రమలు సంకోచించకూడదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. పన్నులు, వ్యాపారాన్ని సులభతరం చేయడం, ఎఫ్‌డీఐ వంటి కీలక సంస్కరణలు తీసుకొచ్చిన నేపథ్యంలో పరిశ్రమలకు సందేహాలు ఉండకూడదని సూచించారు. గురువారం ఇండియన్ ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. యువతను తక్షణ, ప్రత్యక్ష ఉపాధికి తగినట్టుగా సిద్ధం చేయడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అన్నీ అందిస్తోంది. దానికనుగుణంగా పరిశ్రమలు కూడా ఫలితాలను ఇవ్వాలి. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ పరిణామాలు, వాణిజ్య సవాళ్లు ఎదురవుతున్న సంగతి తెలిసిందే. దాన్ని నేను అర్థం చేసుకోగలను. అయితే, దేశంలో ఉత్పత్తిని పెంచడానికి ఇంకా ఎక్కువ పెట్టుబడులు అవసరం. యువత ఉపాధికి సిద్ధంగా ఉన్నారని, వారి నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని, బడ్జెట్‌కు ముందు కాకుండా ఏడాది పొడవునా ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహణ, సేవల నాణ్యతను మెరుగుపరచడానికి విద్యావేత్తలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు కలిసి పనిచేయవలసిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. యువతలో ఇప్పుడున్న నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి వీలుగా నాణ్యత కలిగిన ట్రైనర్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆశిస్తోందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

గురువారం ఇండియన్ ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. యువతను తక్షణ, ప్రత్యక్ష ఉపాధికి తగినట్టుగా సిద్ధం చేయడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అన్నీ అందిస్తోంది. దానికనుగుణంగా పరిశ్రమలు కూడా ఫలితాలను ఇవ్వాలి. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ పరిణామాలు, వాణిజ్య సవాళ్లు ఎదురవుతున్న సంగతి తెలిసిందే. దాన్ని నేను అర్థం చేసుకోగలను. అయితే, దేశంలో ఉత్పత్తిని పెంచడానికి ఇంకా ఎక్కువ పెట్టుబడులు అవసరం.



# నిస్సాన్ మాగ్నైట్‌కు రీకాల్....!



నిస్సాన్ కంపెనీ అక్టోబర్ 2024లో మాగ్నైట్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను విడుదల చేసింది. దీంతో సంస్థ లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ సెటప్‌తో భారతదేశంలో తయారు చేసిన మాగ్నైట్‌ను సౌదీ అరేబియాకు ఎగుమతి చేయడం ప్రారంభించింది. అదే సమయంలో దేశీయ విఫణిలో విక్రయించడానికి కూడా ఉత్పత్తి చేస్తోంది. కాగా ఇప్పుడు సౌదీ అరేబియా మార్కెట్లో విక్రయించిన నిస్సాన్ మాగ్నైట్ కోసం బ్రాండ్ రీకాల్ జారీ చేసింది. బ్రేక్ పైపు, హీట్ షీల్డ్ మధ్య తగినంత ఖాళీ లేకపోవడం వల్ల కలిగే భద్రతా సమస్యను నిస్సాన్ గుర్తించింది. ఇది బ్రేక్ పెడల్ పనితీరును దెబ్బతీస్తుందని.. కూడా దారితీస్తుందని కూడా సంస్థ పేర్కొంది. ఇప్పుడు ఈ సమస్యను పరిష్కరించడానికి నిస్సాన్ రీకాల్ జారీచేసింది. ఈ రీకాల్ నిర్ణయం సౌదీ అరేబియాలోని మొత్తం 1,552 యూనిట్ల మాగ్నైట్ ను ప్రభావితం చేయబోతోంది.

అయితే నిస్సాన్ మోటార్ ఇండియా భారతదేశానికి సంబంధించిన మోడళ్లకు ఎటువంటి రీకాల్ జారీ చేయలేదు. భారతదేశం, సౌదీ అరేబియాలో విక్రయించే నిస్సాన్ మాగ్నైట్ మోడల్‌లు ఒకే విధమైన స్పెసిఫికేషన్‌లను పంచుకుంటాయి. తేడా ఏమిటంటే ఇండియాలో రైట్ హ్యాండ్ డ్రైవ్ కాన్ఫిగరేషన్ అయితే.. సౌదీ అరేబియాలో లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్. ఈ కారణంగానే బ్రేక్ ఫ్లూయిడ్ పైపుల రూటింగ్ అనేది కొంత భిన్నంగా ఉంటుంది. ఇదే సమస్యకు దారితీసినట్లు స్పష్టమవుతోంది.

## క్రెడిట్ కార్డు యూజర్లకు బ్యాడ్ న్యూస్.. రెంట్ పేమెంట్స్ ఆపేసిన ఫిన్‌టెక్...



క్రెడిట్ కార్డ్.. ఈ రోజుల్లో ఇది చాలా కామన్ గా దాదాపు ఉద్యోగులందరి వద్ద ఉంటోంది. వచ్చే జీతం సరిపోక.. ఇతర అవసరాల కోసం క్రెడిట్ కార్డు నుంచి డబ్బు తీసుకుని వాడుకునే వారెందరో ఉన్నారు. అయితే ఇందులో ఉండే రెంట్ పేమెంట్ ఆప్షన్ ను భారీస్థాయిలో వినియోగిస్తూ.. నగదు కొరత అవసరాలను తీర్చుకుంటున్నారు. క్రెడిట్ కార్డు ద్వారా మరో అకౌంట్ కు అమౌంట్ ను ట్రాన్స్ఫర్ చేసి.. తమ అవసరాలను తీర్చుకుంటున్నారు.

దీనిపై ఆర్బీఐ తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్ తో ఆ సేవలకు బ్రేక్ పడినట్లయింది. ప్రముఖ ఫిన్ టెక్ సంస్థలైన ఫోన్ పే, పేటీఎం, క్రెడ్.. రెంట్ పేమెంట్ సేవల్ని ఆపివేశాయి. దీంతో క్రెడిట్ కార్డు దారులు ఆల్టర్నేటివ్ ఆప్షన్స్ ను చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. క్రెడిట్ కార్డు దారులు రెంట్ పేమెంట్ ఆప్షన్ ద్వారా తమ నగదు అవసరాలను తీర్చుకుంటున్నారన్న విషయాన్ని కొన్నిబ్యాంకులు ముందుగానే గుర్తించాయి. ఎణఖీజ, ×జ×జ× వంటి సంస్థలు ఈ తరహా చెల్లింపులకు 1 శాతం ఫీజును వసూలు చేస్తున్నాయి. పైగా రివార్డు పాయింట్లను కూడా ఆపేశాయి. కొన్ని ఫిన్ టెక్ సంస్థలు సైతం కొన్నాళ్లు ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రెంట్ పేమెంట్ ఆప్షన్ ను ఆపి.. స్ట్రిక్ట్ కేవైసీ రూల్స్ తో తిరిగి ప్రారంభించాయి.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్ అదానీ గ్రూప్ షేర్ల జోరు..!



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గడిచిన సెషన్‌తో పోలిస్తే శుక్రవారం నష్టాల్లో కదలాడుతున్నాయి. గత రెండు రోజులుగా లాభాల్లో ఉన్న మార్కెట్ సూచీలు ఈ రోజు నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఈ రోజు ఉదయం 9 గంటల 30 నిముషాల సమయానికి నిఫ్టీ 58 పాయింట్లు తగ్గి 25,364కు చేరింది. సెన్సెక్స్ 243 పాయింట్లు నష్టపోయి 82,773 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సూచీలో కొన్ని షేర్ల లాభాల్లో కొనసాగుతున్నాయి. వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, జియో ఫైనాన్షియల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, లార్సెన్ అండ్ టూబ్రో, హీరో మోటార్‌కార్ప్ లిమిటెడ్ ఉన్నాయి. అయితే, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్, టైటాన్ కంపెనీ, హిందాల్కో షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మరోవైపు, అదానీ గ్రూప్‌కు సంబంధించిన పరిణామాలు మార్కెట్‌ను కదిలిస్తున్నాయి. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా గౌతమ్ అదానీకి క్లీన్‌చిట్ ఇచ్చింది. అదానీ కంపెనీలు షేర్ల ధరలను కృత్రిమంగా పెంచేందుకు అవకతవకలు జరిగాయని అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు దొరకలేదని స్పష్టం చేసింది. ఈ పరిణామంతో అదానీ గ్రూప్ షేర్లు జోరందుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్ సహా పలు అనుబంధ సంస్థల షేర్లు ఒక దశలో 10 శాతం వరకు పెరిగాయి.

## అమెరికాతో టారిఫ్ సమస్యలకు 8-10 వారాల్లో పరిష్కారం



అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాలు మరో రెండు నెలల్లో పరిష్కారమవుతాయని ప్రధాన ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్ అన్నారు. గురువారం కోల్‌కతాలో జరిగిన భారత్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి ఇవి సానుకూలంగానే ఉన్నాయి. ఇరు దేశాలు పరస్పర ప్రయోజనాలతో వాణిజ్య ఒప్పందం కోసం కృషి చేస్తున్నాయి. రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా విధించిన అదనపు 25 శాతం టారిఫ్‌పై తుది నిర్ణయం తీసుకోవడమే కాకుండా పరస్పర సుంకాల రేటును ఇప్పుడున్న 25 శాతం నుంచి దాదాపు 10-15 శాతానికి తగ్గించే అవకాశం ఉంది. రాబోయే 8-10 వారాల్లోగా భారతీయ వస్తువులపై అమెరికా విధించిన టారిఫ్‌కు పరిష్కారం లభిస్తుందని అనంత నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. కాగా, ఈ ఏడాది ఆగష్టులో అమెరికా భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించింది. దీంతో మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరుకుంది. అమెరికా ఆంక్షలు ఉన్నప్పటికీ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భారత్ రష్యా చమురు కొనుగోలును కొనసాగిస్తోంది. అమెరికా నిర్ణయం వల్ల భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడింది. గురువారం కోల్‌కతాలో జరిగిన భారత్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి ఇవి సానుకూలంగానే ఉన్నాయి. ఇరు దేశాలు పరస్పర ప్రయోజనాలతో వాణిజ్య ఒప్పం దం కోసం కృషి చేస్తున్నాయి. రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా విధించిన అదనపు 25 శాతం టారిఫ్‌పై తుది నిర్ణయం తీసుకోవ డమే కాకుండా పరస్పర సుంకాల రేటును ఇప్పుడున్న 25 శాతం నుంచి దాదాపు 10-15 శాతానికి తగ్గించే అవకాశం ఉంది. రాబోయే 8-10 వారాల్లోగా భారతీయ వస్తువులపై అమెరికా విధించిన టారిఫ్‌కు పరిష్కారం లభిస్తుందని అనంత నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. కాగా, ఈ ఏడాది ఆగష్టులో అమెరికా భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించింది.ఫలిత ంగా జూలైలో 8.01 బిలియన్ డాలర్లు(రూ. 70 వేల కోట్లు) నుంచి ఆగష్టులో 6.86 బిలియన్ డాలర్ల(రూ. 60 వేల కోట్ల)కు చేరాయి.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలపై అదానీ గ్రూప్‌కు సెబీ క్లీన్ చిట్

అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన స్టాక్ మానిప్యులేషన్ ఆరోపణలపై బిలియనీర్ గౌతమ్ అదానీ, ఆయన గ్రూప్‌పై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గురువారం క్లీన్‌చిట్ ఇచ్చింది. అదానీ గ్రూప్ దాని లిస్టెడ్ కంపెనీలలోకి నిధులను మళ్లించినట్టు ఎటువంటి ఆధారాలు లభించలేదని పేర్కొంది. చేసిన ఆరోపణలను హిండెన్‌బర్గ్ రుజువు చేయలేకపోయిందని స్పష్టం చేసింది. రెండు వేర్వేరు ఆర్డర్లలో.. ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ మానిప్యులేషన్, పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘనల ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిగిందని, అవన్నీ నిరాధారమైనవని తేలాయని సెబీ వెల్లడించింది. 2023, జనవరిలో అదానీ గ్రూప్ షేర్ల ధరలను మేనిప్యులేట్ చేస్తోందని, అకౌంటింగ్ మోసాలకు పాల్పడుతోందని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్‌లోని వివిధ కంపెనీల నుంచి నిధులను స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ చేసిన అదానీ పవర్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు నిధులు సమకూర్చడానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లను ఒక మార్గంగా ఉపయోగించారని ఆరోపించింది. అదానీ గ్రూప్ కంపెనీలతో జరిగిన లావాదేవీలలో ఎటువంటి నిబంధనల ఉల్లంఘనా జరగలేదని సెబీ బోర్డు సభ్యుడు కమలేష్ సి వర్ష్ణీ అన్నారు. పెట్టుబడిదారులను తప్పుదారి పట్టించే సెక్యూరిటీలు లేదా నియంత్రణను స్వాధీనం చేసుకోవడంలో ఎటువంటి ఉల్లంఘనలు లేవని కూడా సెబీ గుర్తించింది. కాబట్టి అదానీ



సంస్థలు లేదా నిర్వాహకులపై బాధ్యులను చేయడానికి లేదా జరిమానాలు విధించడానికి ఎటువంటి ఆధారాలు లేవని సెబీ నిర్ధారించింది. అదానీ గ్రూప్ రుణాలను వడ్డీతో సహా తిరిగి చెల్లించిందని, ఎక్కడా కూడా నిధులను పక్కదారి పట్టించిన ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అప్పట్లో హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణల కారణంగా అదానీ గ్రూప్ భారీగా సంపదను కోల్పోయింది. ఆ సమయానికి ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్న వ్యక్తిగానూ ఎదుగుతున్న గౌతమ్ అదానీ ఒక్కసారిగా టాప్-10 దిగువకు పడిపోయారు. అదానీ గ్రూప్ సంపద 150 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువగానే క్షీణించింది. ఆ తర్వాత అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడినట్టు ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ కూడా నివేదికను ఇచ్చింది. ఆ తర్వాత నుంచే కుప్పకూలిన అదానీ గ్రూప్ షేర్లు క్రమంగా నిలదొక్కుకున్నాయి. ఇప్పుడు సెబీ ఇచ్చిన క్లీన్ చిట్‌తో కంపెనీ షేర్లు మళ్లీ పుంజుకునే అవకాశాలు ఉన్నాయి.

## పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త చెప్పిన కేంద్రం



దేశంలోని కోట్లాది పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) ఖాతాదారులు తమ పాస్‌బుక్ వివరాలను మరింత సులభంగా తెలుసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు పాస్‌బుక్ లైట్ అనే పేరుతో ఈపీఎఫ్ ఒక కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ కొత్త విధానాన్ని కేంద్ర కార్మిక శాఖామంత్రి మాన్సుక్ మాండవీయ ప్రకటించారు. ఇంతకాలం పీఎఫ్ సభ్యులు తమ పాస్‌బుక్ వివరాలను తెలుసుకోవాలంటే మెంబర్ పోర్టల్లో లాగిన్ అయి, అక్కడి నుంచి ప్రత్యేకంగా పాస్‌బుక్ పోర్టల్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఈ ప్రక్రియను సులభతరం చేస్తూ, ఇప్పుడు మెంబర్ పోర్టల్లోనే నేరుగా పాస్‌బుక్ లైట్ ద్వారా తమ కంట్రిబ్యూషన్లు, విత్ డ్రాయల్స్, బ్యాలెన్స్ వంటి ముఖ్యమైన వివరాలను తెలుసుకోవచ్చు. అయితే, గ్రాఫికల్ డిస్‌ప్లేతో కూడిన పూర్తిస్థాయి పాస్‌బుక్ కోసం పాత పోర్టల్ కూడా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నూతన విధానంతో పీఎఫ్ బదిలీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత వస్తుందని, తమ బ్యాలెన్స్, సర్వీస్ కాలాన్ని సరిగ్గా బదిలీ చేశారో లేదో సభ్యులు సులభంగా నిర్ధారించుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. మరో ముఖ్యమైన సంస్కరణలో భాగంగా, పీఎఫ్ క్లెయిమ్ ఆమోద ప్రక్రియను కూడా వేగవంతం చేశారు. గతంలో పీఎఫ్ బదిలీలు, సెటిల్మెంట్లు, అడ్వాన్సుల వంటివాటికి ఉన్నతాధికారుల నుంచి పలు దశల్లో ఆమోదం అవసరం కావడంతో జాప్యం జరిగేది. ఇప్పుడు ఈ ఆమోద ప్రక్రియను సరళీకృతం చేసి, క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించేందుకు వీలు కల్పించారు. దీనివల్ల సభ్యులకు సేవలు త్వరగా అందడంతో పాటు, క్షేత్రస్థాయి కార్యాలయాల్లో జవాబుదారీతనం పెరుగుతుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ నూతన సంస్కరణలన్నీ సభ్యుల సౌలభ్యం, పారదర్శకత, సంతృప్తిని పెంచడమే లక్ష్యంగా ప్రవేశపెట్టినట్లు ఈపీఎఫ్‌ఓ వెల్లడించింది.

# పీడీ చట్టం - పూర్వాపరాలు



## రాష్ట్రంలో నిర్బంధ చట్టాల అమలు ఇలా

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** గంజాయి గూండాల నుండి రౌడీషీటర్ల వరకు రాష్ట్రంలో ఒకవైపు చెలరేగిపోతున్నా ఏమాత్రం పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎం నేత అప్పలరాజుపై పిడి యాక్టు బనాయిరచి అరెస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారిం ది. ఈ నేపథ్యంలో గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో నిర్బంధ చట్టాల అమలు తీరుపై క్లుప్తంగా : రాష్ట్రంలో రెండు రకాల నిర్బంధ చట్టాలు అమలులో ఉన్నాయి. వీటిలో మొదటిది, ఆంధ్రప్రదేశ్ ప్రమాదకర కార్యకలాపాల నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టీవిటీస్ యాక్ట్-పిడి యాక్ట్) దీనిని గూండా చట్టంగా కూడాపిలుస్తారు. 1986లోఅమలులోకి వచ్చింది. ఈ చట్టంపరిధి విస్తృతంగా ఉంది. దొంగలు, మాదకద్రవ్య నేరస్తులు, గూండాలు, అక్రమ వ్యాపారాలు నిర్వహించేవారు, భూకబ్జాదారుల నుండి నకిలీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల విక్రేతలు ఆహార పదార్థాల కల్తీదారులు ఈ చట్ట పరిధిలోకి వస్తారు. అదే విధంగా నకిలీ పత్రాల తయారీదారులు, నిత్యావసర వస్తువులకు సంబంధించి నేరాలు చేసేవారు, అటవీ నేరస్తులు, జూదగాళ్లు, లైంగిక నేరస్తులు, అక్రమంగా పేలుడు పదార్థాలు తయారు చేసేవారు. అక్రమంగాఆయుధాలు కలిగి ఉన్న వారు, సైబర్ నేరస్తులు, వైట్ కాలర్, ఆర్థిక నేరస్తులను కూడా ఈ చట్టం పరిధిలోకి తీసుకువచ్చారు. రెండవది 1980వసంవత్సరం నాటి జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఎ). దీనిని కూడా రాష్ట్ర ప్రభుత్వం వినియోగించింది. గత పదేళ్ల కాలాన్ని రాష్ట్రంలో రెండు రాజకీయ దశలుగా విభజించవచ్చు. సమైక్యరాష్ట్ర విభజన అనంతర కాలం (2014-2019). మొదటిది. 2014 జూన్ 2న సమైక్యరాష్ట్రం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయింది. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైంది. కొన్ని నెలల పాటు ఎపి పిడి చట్టం రెండు రా(ష్ట్రాలకు వర్తించింది. ఆ తరువాత తెలంగాణ తన సొంత చట్టాన్ని రూపొందించుకుంది. ఈ కాలంలో దీనిని చట్ట నిర్వచనానికి మించి అనేక కేసుల్లో వినియోగించారు. భూవివాదాలు, చిన్నచిన్న నేరాలతో పాటు ముఖ్యంగా రాజకీయ ప్రత్యర్థులకు సంబంధించిన కేసులకూ ఈ చట్టాన్ని వర్తింపజేశారు. అనేక సందర్భాలలో హైకోర్టు, సుప్రీంకోర్టులు జోక్యం చేసుకోవాల్సివచ్చింది. ఈ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. కొన్ని సందర్భాలలో న్యాయమూర్తులు సైతం ఇటువంటి వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కొనసాగింది. ఈ కాలంలో నిర్బంధ చట్టాల వినియోగం గణనీయంగా పెరిగింది. జాతీయ స్థాయిలోనూ ఇది తీవ్ర చర్చకు దారి తీసింది. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం గూండా చట్టం కింద రాష్ట్రంలోనే ఎక్కువ కేసులు నమోదయ్యాయి. 2019-24 మధ్య వేల సంఖ్యలో నిర్బంధ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వైసిపి ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రతిపలపై విస్తృతంగా ప్రయోగిస్తోందన్న విమర్శలు వచ్చాయి. సోషల్ మీడియా నేరాల విషయంలోనూ గూండా చట్టంలోని "సైబర్ క్రైమ్ నేరస్తులు" అనే పదాన్ని పెద్దఎత్తున వినియోగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫేస్‌బుక్, యూ ట్యూబ్‌లలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు పెట్టారు. న్యాయవ్యవస్థ జోక్యం: హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి.కె మిశ్రా (అనంతర కాలంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి) నేతత్వంలోని ధర్మాసనం నిర్బంధ చట్టాల అమలుపై అనేక కీలక తీర్పులు వెలువరించింది. గోపాల కృష్ణన్ అలియాస్ నకుల్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో గూండా చట్టాన్ని 'కఠినమైన, దారుణమైన చట్టం'గా పేర్కొంది. చట్ట దుర్వినియోగం ఆందోళనకరంగా మారిందని వ్యాఖ్యానించింది.

సాధారణ నేరాలను ఐపిసి, సిఆర్‌పిసి విచారించవచ్చని, దానికి భిన్నంగా గూండా చట్టాన్ని వాడటం చట్టాన్ని దుర్వినియోగం చేయటమేనని పేర్కొంది. మరో కేసులో, విచారణ లేకుండానే వ్యక్తిని శాశ్వత నిర్బంధంలో ఉంచే సాధనంగా ఈ చట్టాన్ని వాడుతున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. సోషల్ మీడియా పోస్టులు ఎంత అభ్యంతరక రంగా ఉన్నా, అవి సాధారణ ప్రజా శాంతికి తీవ్రముప్పుగా పరిగణించ లేమని పేర్కొంది. ఐటి చట్టం, ఐపిసి వంటి సాధారణ చట్టాలే ఈ నేరాలకు సరిపోతాయని పేర్కొంది. ఈ కాలంలో హైకోర్టు వందల సంఖ్యలో నిర్బంధ ఉత్తర్వులను రద్దు చేసింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన చర్యలను కోర్టుల్లో సమర్థించుకుంది. సైబర్ బుల్లీయింగ్, తప్పుడు వార్తలు, పరువు నష్టం కలిగించే ప్రచారాలను అరికట్టాల్సిన అవసరం ఉందని, అవి హింసకు దారితీయవచ్చని వాదించింది.

## లక్ష దాటిన పెట్రోల్ పంపులు



న్యూఢిల్లీ, : దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకులు లక్ష దాటిపోయాయి. ప్రభుత్వరంగ సంస్థలు అత్యధికంగా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడానికి మొగ్గుచూపడంతో ఈ ఏడాది ఇప్పటి వరకు దేశీయంగా 1,00,266 పెట్రోల్ బంకులు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో 90 శాతం ప్రభుత్వరంగ సంస్థలైన ఐవోసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో నడుస్తున్న బంకులు ఉండటం విశేషం. అలాగే ప్రపంచ దేశాల్లో మూడో అతిపెద్ద దేశంగా భారత్ నిలిచినట్లు పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ తాజాగా వెల్లడించింది. తొలి స్థానంలో అమెరికా ఉండగా, ఆ తర్వాత స్థానంలో చైనా నిలిచింది. వీటితోపాటు ప్రైవేట్ సంస్థలైన నయారా, రిలయన్స్-బీపీ, షెల్‌లు సంయుక్తంగా 10 వేల వరకు నిర్వహిస్తున్నాయి. 2015లో దేశవ్యాప్తంగా 50 వేల స్థాయిలో ఉన్న పెట్రోల్ బంక్‌లు కేవలం పదేండ్లలో రెండింతలు పెరుగడం విశేషం. దేశవ్యాప్తంగా 41,664 బంక్‌లతో తొలిస్థానంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్.బీపీసీఎల్ 24,605 స్టేషన్లు ఉండగా, హెచ్‌పీసీఎల్‌కి 24,418 పెట్రోల్ బంకులు ఉన్నాయి. ఈ బంకుల్లోనే సీఎన్‌జీ, ఈవీ చార్జింగ్ స్టేషన్లను కూడా నెలకొల్పుతున్నారు. అలాగే నయారా ఎనర్జీకి 6,921 బంకులు, రిలయన్స్-బీపీకి సంయుక్తంగా 2,114, షెల్‌కు 346 పెట్రోల్ బంకులను నిర్వహిస్తున్నాయి.

## మందుబాబులకు అడ్డాగా గవర్నమెంట్ స్కూల్...!



**నర్వ,తెలంగాణ దిశ :** మండల పరిధిలోని కల్వల గ్రామంలో వైన్స్ ఉండడం వల్ల సిపూర్ కల్వాల్ గ్రామం మధ్యలో ఉన్న హై స్కూల్ దగ్గర పట్టణాల నుంచి వచ్చిన మద్యం ప్రియులు, గ్రామంలో ఉన్న మందుబాబులు పండుగలు వచ్చినప్పుడల్లా సిట్టింగ్ వేయడం జరుగుతుందని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. క్లాస్ రూములను తమ అడ్డాగా మార్చుకున్నారు. వరుసగా క్రిస్మస్ మరియు ఇతర సెలవులు రాగా మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వ స్కూల్ మారింది. రాత్రి సమయంలో సిట్టింగులు వేయడం జరుగుతుంది. తాగిన బాటిల్స్ మరియు స్నాక్స్ చెత్తను క్లాస్ రూమ్ లో అక్కడే వదిలి వేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు

దీనిపై వెంటనే స్పందించి మందుబాబులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. ఇటువంటి చెడు పనులు చేయడం వల్ల విద్య బుద్ధులు నేర్చుకున్నటువంటి స్కూల్ లో మద్యం తాగడం అత్యంత దుర్భరం అని గ్రామ ప్రజలు రావేదనని వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఇట్టి విషయాన్ని పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు తెలియపరుస్తున్నారు. మద్యం షాపును ఇక్కడి నుండి మారుస్తామన్న అధికారులు కూడా ఇప్పటివరకు టెండర్ దారులకు తెలియ పరచడం లేదని అంటున్నారు. మొండి వైఖరిని వీడి వైన్స్ ను ఇక్కడి నుంచి తరలించి గ్రామాలకు దూరంగా పెట్టాలని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు ఒకసారి స్పందించి సరైన నిర్ణయం తీసుకుంటారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ట్రెండింగ్ లో సేవ్ ఆరావళి



కేంద్రం ఇచ్చిన సిఫార్సులను సుప్రీంకోర్టు ఆమోదించిన తరువాత 'సేవ్ అరావళి' ప్రచారం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. కేంద్రం నిర్ణయం, సుప్రీంకోర్టు తీర్పు పర్యావరణ వేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ క్రమంలో తాజాగా నిర్ణయాలు.. ఆరావళికి డెత్ వారెంట్ అంటూ కొందరు పేర్కొంటున్నారు. అయితే, కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంది.. సుప్రీంకోర్టు ఏమని ఆమోదించింది.. ఆరావళికి వచ్చే ముప్పు ఏమిటి.. సేవ్ ఆరావళి ప్రచారం సోషల్ మీడియాలో ఎందుకు ట్రెండ్ అవుతోంది.. ఢిల్లీ చుట్టూ ఉన్న ఆరావళి పర్వతాల దగ్గర మైనింగ్ కి అనుమతి ఇవ్వడంతో ప్రారంభమైన రగడ తీవ్రస్థాయికి చేరింది. కంపెనీల లాభం కోసమే ఇలా ఆరావళి పర్వతాల నిర్వచనమే మార్చేశారని ప్రతిపక్షాలు నేతలు, పర్యావరణవేత్తలు ఆందోళనకి దిగారు. కేంద్రం మాత్రం 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న వాటిని పర్వతాలు అనరని.. అసలు ఆరావళి జోలికి తాము వెళ్లడం లేదని వాదిస్తోంది. దీంతో రాజకీయ రగడకి తోడు.. పర్యావరణ కోణంలోనూఆందోళనలకి తావిస్తోంది.మన దేశంలో అత్యంత పురాతనమైన పర్యతశ్రేణి ఆరావళి. ఇది 250 కోట్ల ఏళ్ల క్రితం నాటివని చెప్తారు. గుజరాత్ నుంచి రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ వరకు ఈ పర్వతాలు విస్తరించగా.. అసలు ఇతర ప్రాంతాల నుంచి ఢిల్లీకి ఇసుక తుఫాన్లు.. ధూళి వగైరా రాకుండా పెట్టని కోటలా కాపాడుతున్నాయంటారు. అసలు ఎడారులు థార్ నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా అడ్డుపడింది కూడా ఈ పర్వతాలే. ఈ పర్వతాలలో అరుదైన ఖనిజాలు ఉన్నాయి. ప్రపంచంలో ఏ పర్వతాల్లోనైనా అరుదైన జీవ జాతులు నిక్షేపాలు ఉంటాయ్. వాటి కోసం అన్వేషణలో భాగంగా ఈ సంపద అంతా నాశనం చేస్తున్నారు. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం 100 మీటర్ల కంటే ఎత్తు తక్కువ ఉన్న ఏ కొండలనైనా మైనింగ్ చేసుకోవచ్చంటూ.. మౌంటైన్.. అంటే పర్వతాలకు కొత్త నిర్వచనం ఇచ్చింది. దీంతో మైనింగ్ కంపెనీలకు ఆరావళిలో దారి దొరికినట్లైంది. దీనిపైనే పీపుల్ ఫర్ ఆరావళీస్ అనే స్వచ్ఛంద సంస్థ ఆందోళనకి దిగింది.ఇప్పటికే అక్రమ తవ్వకాలు, అభివృద్ధి పేరిట సాగుతున్న కట్టడాలతో? హరియానా, రాజస్థాన్‌లోని చార్ఖి దాద్రి, భీవానీ జిల్లాల్లో ఆరావళి పర్వతాలు ధ్వంసమయ్యాయి. జీవ వైవిధ్యం నాశనమైంది. పరిస్థితి మరింత దిగజారితే ఉత్తర భారతంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఆరావళిలో గనుల తవ్వకాలను సుప్రీంకోర్టు గతంలో నిషేధించినా, అక్రమ కార్యకలాపాలు మాత్రం ఆగలేదు. ఇప్పుడు పర్వతాలకు కొత్త నిర్వచనం ఇవ్వడంతో ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్ ముప్పు పొంచి ఉంది. అదే జరిగితే, దిల్లీ వరకు థార్ ఎడారి విస్తరించే ప్రమాదముంది. గాలి నాణ్యత మరింత దెబ్బతింటుంది. అనారోగ్య సమస్యలు పెరిగిపోతాయని 'పీపుల్ ఫర్ ఆరావలీస్' హెచ్చరిస్తోంది.ఈ ఏడాది జూన్ 5న స్వయంగా మోదీనే ఆరావళి గ్రీన్ ప్రాజెక్ట్ ప్రారంభించగా.. ఇప్పుడిలా అసలు పర్వతాలంటే ఏంటంటూ కొత్త డెఫినిషన్ ఇవ్వడమే విమర్శలకు తావిస్తోంది. కేంద్రం మాత్రం ప్రతిపక్షాల ఆందోళనను తప్పుబడుతోంది. తాజా నిబంధనల వల్ల పర్వతాలకు ఎలాంటి ముప్పు వాటిల్లదని స్పష్టం చేసింది. కొత్త నిబంధనలతో 90 శాతం పర్వతాలు సురక్షితంగా ఉంచుతామని భరోసా ఇస్తూ.. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు, మార్గదర్శకాలకు అనుగుణంగానే పర్వత ప్రాంతాల రక్షణ జరుగుతోందని ప్రకటించింది. ఆరావళి ప్రాంతంలో అక్రమ మైనింగ్‌ను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పని చేస్తామంటోంది కేంద్రం.భారత దేశంలో పురాతనమైన ఆరావళి పర్వత శ్రేణి గుజరాత్ నుంచి రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ వరకు విస్తరించి ఉంది. ఈ పర్వతాలు దేశ చారిత్ర, భౌగోళిక శాస్త్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. సుమారు 700 కిలోమీటర్ల పొడవున పర్వత శ్రేణి విస్తరించి ఉంది. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా 2024లో ఒక విషయం చెప్పింది. ఆరావళిలోని తక్కువ ఎత్తు ఉండే పర్వతాలు.. థార్ ఎడారి నుంచి వచ్చే ధూళి, ఇసుకను అడ్డుకోవడంలో సహజ కవచంగా పనిచేస్తోందని తెలిపింది. ఇది ఢిల్లీ ? ఎన్సీఆర్ ప్రాంతంతో సహా బహుళ రాష్ట్రాలకు భూగర్భ జల రీఛార్జ్, గొప్ప జీవవైవిధ్యాన్ని నిలబెట్టేందుకు సహాయపడుతుంది. కొంతకాలంగా ఆరావళి పర్వతాలపై ఖనిజాలకోసం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అందువల్ల క్రమంగా కొండలు తరిగిపోతున్నాయి. పర్యావరణం దారితప్పుతోంది.. ఈ పర్వతాలు తరిగిపోతూ ఉంటే చలిగాలులు ముందుగానే ఇండియాలోకి వచ్చేస్తాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ పర్వతాల్లో 100 మీటర్ల కంటే (328 అడుగులు) తక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాల్లో మైనింగ్ జరుపుకోవచ్చునని అనుమతి ఇచ్చింది. కేంద్రం తీరుపై పర్యావరణ వేత్తల నుంచి, పలు పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి100మీటర్లలోపు ఉన్న వాటిని ఆరావళి పర్వతాలుగా చెప్పలేమని, పర్వతం అనేది 100 మీటర్ల కంటే ఎత్తే ఉంటుందనీ,.. అందువల్ల తాము పర్మిషన్ ఇచ్చింది పర్వతాల్ని తొలిచేందుకు కాదని కేంద్రం పేర్కొంది. స్థానిక భూభాగాల నుండి కనీసం 100 మీటర్ల ఎత్తులో ఉన్న కొండలు లేదా ఒకదానికొకటి 500 మీటర్లలోపు ఉన్నటువంటి కొండల సమూహాలు మాత్రమే ఇప్పుడు ఆరావళి శ్రేణిలో భాగంగా గుర్తించబడతాయని కేంద్రం పర్యావరణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయం తరువాత పురాతన పర్వత వ్యవస్థల్లో ఒకటైన ఆరావళి కొండలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. సుప్రీం తీరుపై పర్యావరణ వేత్తలు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో 'సేవ్ ఆరవళి' హ్యాష్‌ట్యాగ్‌తో ఆరావళిని రక్షించా లని సోషల్ మీడియా వేదికగా నిపుణులు, పర్యావరణ కార్యకర్తలు పిలుపునిస్తున్నారు.. అంతేకాదు.. ఆరావళిని టేప్ కొలతలు లేదా ఎత్తు ద్వారా మాత్రమే అంచనా వేయలేము. దాని పర్యావరణ ప్రాముఖ్యత ద్వారా దానిని అంచనా వేయాలని గెహ్లాట్ అన్నారు.

## 6.5 కోట్లతో అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్ ట్రాక్

**కరీంనగర్,తెలంగాణ దిశ :** ఉత్తర తెలంగాణ క్రీడాకారుల చిరకాల స్వప్నం నెరవేరనుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో జమ్మికుంటలో రూ. 6.5 కోట్లతో అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటుకు కేంద్రం అనుమతులు మంజూరు చేసింది. 'ఖేలో ఇండియా' పథకం కింద నిర్మించనున్న ఈ ట్రాక్, గ్రామీణ క్రీడాకారుల కు ప్రపంచ స్థాయి శిక్షణ అవకాశాలను అందించి, ఉత్తర తెలంగాణను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దనుందిఉత్తర తెలంగాణలోని క్రీడాకారుల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ, కేంద్ర ప్రభుత్వ సానుకూల నిర్ణయంతో కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లుగా తీర్చిదిద్దాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో భాగంగా.. 'ఖేలో ఇండియా' పథకం కింద ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పరిపా లనా పరమైన అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ రూ. 6.5 కోట్లు కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ అధునాతన ట్రాక్‌ను నిర్మించనున్నారు. వరల్డ్ అథ్లెటిక్స్ నిర్దేశించిన అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 400 మీటర్ల పొడవు, 4 లైన్లతో ఈ సింథటిక్ ట్రాక్ రూపుదిద్దుకోనుంది. సాధారణంగా మట్టి ట్రాక్‌లపై శిక్షణ పొందే గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్లినప్పుడు అక్కడి సింథటిక్ ట్రాక్‌ల స్వభావాన్ని అర్థం చేసుకోలేక ఇబ్బంది పడుతుంటారు. ఇప్పుడు జమ్మికుంటలోనే ఇటువంటి సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల, క్రీడాకారులు తమ సొంత ప్రాంతంలోనే ప్రపంచ స్థాయి ప్రమాణాలతో శిక్షణ పొందే అవకాశం లభిస్తుంది.ఈ ప్రాజెక్టు కేవలం జమ్మికుంటకే పరిమితం కాకుండా కరీంనగర్, హన్మకొండ, జగిత్యాల మరియు పెద్దపల్లి జిల్లాల సరిహద్దుల్లోని వేలాది మంది క్రీడాకారులకు వరం కానుంది. సింథటిక్ ట్రాక్‌తో పాటు లాంగ్ జంప్, హై జంప్ వంటి ఇతర అథ్లెటిక్స్ క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా ఇక్కడ అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ఈ ట్రాక్ నిర్మాణంపై బండి సంజయ్ హర్షం వ్యక్తం చేస్తూ, ఈ నిధులను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ 'ఖేలో ఇండియా' పథకం ఉద్దేశ్యం క్రీడలను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లడం. జమ్మికుంట వంటి ప్రాంతంలో ఇలాంటి ప్రాజెక్టు రావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. త్వరలోనే ఈ ట్రాక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, ఏడాది లోపే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## లారీలో మిల్లుకు తరలించిన 21 బస్తాలు మాయం.. రైతులు ఆందోళన

**వీపనగండ్ల,తెలంగాణ దిశ :** మండల పరిధిలోని కల్వరాల వరి కొనుగోలు కేంద్రంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం బస్తాల నుంచి లారీలో మిల్లుకు తరలించిన తర్వాత 21 బస్తాలు మాయం కావడంతో రైతులు కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన దిగారు. గ్రామానికి చెందిన రైతులు అంజి, దేవేంద్రమ్మ, బుజ్జన్న, బి. వెంకట స్వామి, రాజు, గోపాల్ రెడ్డి, బిచ్చన్న, ఎస్ వెంకటస్వామి అనే ఎనిమిది మంది రైతులు కొనుగోలు కేంద్రంలో ఈనెల 14వ తేదీన 776 వడ్ల ధాన్యం బస్తాలను మహిళా సమైక్యకు విక్రయించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన దాన్యం బస్తాలను కేతపల్లి సమీపంలో గల మెహరాన్ ఇండస్ట్రీ రైస్ మిల్ కు లారీ ద్వారా తరలించారు. అయితే మిల్లు యజమాని 755 బస్తాలు మాత్రమే తనకు చేరాయని టక్ సీట్లో పొందుపరిచారు. 21 బస్తాల ధాన్యం నష్టం రైతులే భరించాలని మిల్లు యజమాని చెప్పటంతో రైతులు కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. తమ వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసిన మహిళా సంఘం వారు ఏ రైతు వద్ద ఎన్ని బస్తాలు కొనుగోలు చేసింది టక్ సీట్లో పొందుపరిచి రైతులకు అందించారని, ఆ తర్వాత జరిగిన సంఘటనకు తమకు ఎలా సంబంధం అంటూ ఈ విషయంపై మహిళా సంఘం, మిల్లు యజమాని తెలుసుకోవాలని రైతులను బాధ్యత చేస్తే ఊరుకోమని ఆందోళన చేపట్టారు. గ్రామ సర్పంచ్ బండారు రాముడు, నాయకులు గ్రామస్తులు పలువురు కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకొని రైతులు మహిళా సంఘంతో చర్చలు జరిపారు. రైస్ మిల్లు యజమాని పది బస్తాలకు, మహిళా సంఘం నిర్వాహకులు 11 బస్తాల ధాన్యానికి డబ్బులు చెల్లిస్తామని చెప్పడంతో రైతుల ఆందోళన విరమించారు.

 Volume : 3 Issue No. 203 తెలంగాణ దిశ THURSDAY, FEBRUARY, 5, 2026 గురువారం, ఫిబ్రవరి, 5, 2026

# పెద్దిరెడ్డికి బౌండరీస్..



**తిరుపతి,తెలంగాణ దిశ :** అధికారంలో ఉన్నప్పుడు అన్నీ కలిసి వస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నేతల బలాలు తెలుస్తాయి. ఇప్పుడు సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిస్థితి అదే. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఆయన రాయలసీమకు ముఖ్యమంత్రిగా వ్యవహరించేవారు. రాయలసీమ పరిధిలోని నాలుగు జిల్లాలు ఆయన కంట్రోల్లో ఉండేవి. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సీనియర్ కావడం.. ఆయన కుమారుడు మిథున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి సన్నిహితుడు కావడంతో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించారు రామచంద్రారెడ్డి. చంద్రబాబుకు సమకాలీకుడు కావడంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తన చెంత ఉంచుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. 2014లో రాయలసీమలో వైసీపీ హవా నడిచింది. 2019లో క్లీన్ స్వీప్ చేసింది. అంతవరకు ఓకే కానీ.. 2024 ఎన్నిక ల్లో అదే రాయలసీమలో ఏడు స్థానాలకు పడిపోయింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. దీంతో అదంతా హవా తప్ప పెద్దిరెడ్డి లాంటి సీనియర్ల ప్రమేయం లేదన్న నిర్ధారణకు వస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.సొంత జిల్లా చిత్తూరులోపెద్దిరెడ్డి కంట్రోల్లో ఉండేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అక్కడ భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్కే రోజా లాంటి నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. పెద్దిరెడ్డి పెద్దరికాన్ని అయిష్టంగానే గౌరవించేవారు. దానికి కారణం జగన్మోహన్ రెడ్డితో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం. అయితే ఇప్పుడు మాత్రం సీన్ మారింది. ముఖ్యంగా నగిరి నియోజకవర్గ విషయంలో రోజా పట్టు బిగిస్తున్నారు. తన నియోజకవర్గంలో పెద్దిరెడ్డి మనుషుల పెత్తనాన్ని సహించుకోలేకపోయారు. జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయేది. కానీ ఇప్పుడు మాత్రం పెద్దిరెడ్డి ప్రమేయాన్ని ఎంత మాత్రం సహించడం లేదు. పెద్దిరెడ్డి మనుషులను పార్టీ నుంచి బయటకు పంపుతారా? లేకుంటే తానే వెళ్లిపోమంటారా అంటూ రోజా గట్టిగానే హెచ్చరించినట్లు ప్రచారం నడుస్తోంది.

ప్రస్తుతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి తో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి జగన్ వద్ద ప్రాధాన్యత లభిస్తున్నట్లు సమాచారం. చెవిరెడ్డి అరెస్టు జరిగిన తర్వాత ఏ నేతకు లేనంత ప్రాధాన్యత ఆయనకు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అసలు జైలుకెళ్లిన పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని జగన్ కలుసుకునేందుకు కూడా ఇష్టపడలేదట. కానీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి న్యాయ సహాయం అందిస్తున్నారట. ప్రస్తుతం భూమన కరుణాకర్ రెడ్డి సైతం చిత్తూరు జిల్లాలో యాక్టివ్ అయ్యారు. ఇప్పటివరకు ఒక లెక్క ఇకనుంచి ఒక లెక్క అన్నట్టు ఉంది వైసీపీ సీనియర్ల పరిస్థితి. పెద్దిరెడ్డి తమ నియోజకవర్గాల్లో వేలు పెట్టకూడదని చిత్తూరు వైసీపీ సీనియర్ నాయకుడు విజయానంద రెడ్డి సైతం తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పెద్దిరెడ్డి పెద్దరికం అమాంతం పడిపోయినట్టు కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# సమగ్ర శాసనం కోసం

రాష్ట్రంలో 1930వ దశాబ్ధం ప్రారంభం నుండి పారిశ్రామికాభివృద్ధి క్రమంగా వేగం పుంజుకుంది. పరిశ్రమల సంఖ్యతో పాటే కార్మికుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అయితే, దీనికి తగ్గట్టుగా కార్మికుల రక్షణకు సమగ్రచట్టాలు లేవు. ఫ్యాక్టరీ యాక్టు వంటి ఒకటి, రెండు చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలైన దాఖలాలు రాష్ట్రంలో ఎక్కడా లేవు. వేతనాల నుండి పని ప్రదేశాల్లో భద్రత వరకు ఒక్క అంశం కూడా అమలులోకి రాకపోవడంతో కార్మికుల పరిస్థితి ఘోరంగా మారింది. దీంతో కార్మికులను సంఘటితం చేసి,వారి హక్కుల పరిరక్షణ కోసం సమగ్ర శాసనం రూపొందించాలన్న డిమాండ్ ప్రారంభమైంది. సహజంగానే కమ్యూనిస్టు పార్టీ ఈ కృషిని భుజాన వేసుకుంది. కార్మికుల్లో విస్తృతంగా ప్రచారాన్ని ప్రారంభించింది. కార్మికులకు భద్రత, కనీస సౌకర్యాలు, హక్కులు, ఉద్యోగ భద్రత, పనిగంటలు, కార్మిక సంఘాలు ఏర్పాటుచేసుకునే హక్కు తదితర అంశాలను ఈ శాసనం చేర్చాలంటూ కమ్యూనిస్టులు చేసిన ప్రచారానికి మంచి స్పందన లభించింది. దీంతో 1937లో మద్రాసు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మంత్రివర్గం కార్మిక సమస్యలపై తన ఆలోచనలను తెలియచేస్తూ ఒక ప్రకటన చేసింది. కార్మిక వివాదాల్లో ఇరు పక్షాల మధ్య రాజీ కుదర్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీనిలో పేర్కొన్నారు. అదే సమయంలో కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియచేయాలని, సంప్రదింపులకు అవకాశం ఇవ్వాలని, తక్షణమే ప్రత్యక్ష ఆందోళనలకు దిగకూడదని కూడా సూచించింది. అయితే, ఈ ప్రకటన కార్మికులకు ఎటువంటి ఊరట ఇవ్వలేకపోయింది. యజమానులు కూడా ప్రభుత్వ ప్రకటనను ఖాతరు చేయకుండా కార్మికులను దోపిడి చేసేందుకే ప్రయత్నించారు. అనేక చోట్ల కార్మిక సంఘాలను సైతం గుర్తించలేదు. దీంతో కార్మికుల ఆందోళనలు



తీవ్రమయ్యాయి. కాంగ్రెస్ నాయకులు ఎక్కడికెళ్లినా ఈ చట్టం గురించే కార్మికులు ప్రశ్నించేవారు. ఈ పరిస్థితుల్లో కార్మిక శాసనం రూపొందించడానికి మద్రాసు ప్రభుత్వం సిద్ధమైంది.

ఈ నేపథ్యంలో అప్పటికే ఉనికిలో ఉన్న వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు చర్చించుకుని విశాల ప్రాతిపదికన ఒక నివేదికను రూపొందించారు. 1939 మే 12న అప్పటి కార్మిక మంత్రి వివి గిరిని కలుసుకుని ఆ నివేదికను అందచేశారు. ఆ నివేదికలోని అంశాలను శాసనంలో పొందుపర్చాలని కోరారు.

ఎనిమిది గంటల పనిదినం, వృద్ధాప్యం, అనారోగ్యం, అనాధ స్థితిలో ఉన్న కార్మికులకు జీవనోపాధి ఏర్పాటు చేయాలని, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు పని షరతులను నిర్ధారించాలని, షాపు, అసిస్టెంట్ సర్వీసు షరతులను న్యాయ సమ్మతంగా అమలు చేయాలన్నవి తక్షణ డిమాండ్లుగా ఈ నివేదికలో పేర్కొన్నారు. అయితే, ఎటువంటి శాసనం రూపొందించకుండానే 1939లో కాంగ్రెస్ మంత్రివర్గం యుద్ధం కారణంగా రాజీనామా చేసింది.

## పేదల ఆపద్బాంధవుడు మంత్రి శ్రీధర్ బాబు

**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** పేదల ఆపద్బాంధవుడు రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని ఎల్ఓసి లబ్ధిదారు లుపేర్కొన్నారు. కమాన్ పూర్ మండలంలోని పెల్లి చెందిన ముఖ్య మైన వైష్ణవి అనారోగ్య వైద్య చికిత్స నిమిత్తం మంత్రి శ్రీధర్ బాబు ద్వారా 1,90,000ఎల్ఓసి మంజూరు చేయించారు. అనారోగ్యంతో బాధపడుతూ మంత్రిశ్రీధర్ బాబు ద్వారా ఎల్వోసి కొరకు దరఖాస్తు చేసుకోగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యఖర్చుల నిమిత్తం 1,90, 000 ను మంత్రి శ్రీధర్ బాబు చేయించి తమ ఆసుపత్రుల వ్యక్తిగత పిఏ ఎల్ ఓ సి అందజేయించారు. తమకు ఎల్ఓసి అందజేయించి న మంత్రి శ్రీధర్ బాబుకు వైష్ణవి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపి మంత్రి శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.



# జగన్ ఫ్యామిలీతో మేనల్లుడు

**కడప,తెలంగాణ దిశ :** వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి క్రిస్మస్ ప్రత్యేకం. దశాబ్దాలుగా ఆ కుటుంబం క్రిస్టియానిటీని అనుసరిస్తూ వస్తోంది. అయితే ఎంత దూరంలో ఉన్న క్రిస్మస్ పర్వదినాల నాడు పులివెందుల రావడం ఆనవాయితీగా ఉంది. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఇది కాస్త ఎక్కువైంది. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో కుటుంబమంతా ఒకచోట కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటూ వస్తోంది. 2019 ఎన్నికల వరకు అంతా కలిసి ఉంది ఆ కుటుంబం. కానీ తదనంతర పరిణామాలతోనే ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు మారిపోయారు. వివేకానంద రెడ్డి హత్య కేసు, ఆపై సోదరుడితో షర్మిల విభేదించడం వంటి కారణాలతో ఆ కుటుంబంలో చీలిక స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు రాజకీయంగా జగన్మోహన్ రెడ్డితో షర్మిల విభేదించడంతో ఆ రెండు కుటుంబాలు కలిసే అవకాశం లేకుండా పోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఇటీవల జగన్మోహన్ రెడ్డి జన్మదినం నాడు శుభాకాంక్షలు తెలిపారు షర్మిల. థాంక్యూ షర్మిలమ్మ అంటూ జగన్మోహన్ రెడ్డి సైతం స్పందించారు.ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటనలో ఉన్నారు. అక్కడే క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కుటుంబమంతా ఒకే ఫ్రేమ్ లోకి వచ్చింది. జగన్మోహన్ రెడ్డి, భార్య భారతి, తల్లి విజయమ్మ తో పాటు ఇతర కుటుంబ సభ్యులంతా ఒకే చోట క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నట్లు తెలుస్తోంది. కానీ జగన్ సోదరి షర్మిల మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రెండు రోజుల కిందట సోదరుడికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన సమయంలో వారి మధ్య గొడవలు సద్దుమణిగాయని అంత భావించారు. కానీ ఇంతలోనే ఆ కుటుంబం అంతా ఒకచోట చేరింది. షర్మిల కనిపించలేదు కానీ.. ఆమె కుమారుడు మాత్రం భారతీ రెడ్డి పక్కనే కూర్చుంటూ ఫోటోకు ఫోజులిచ్చారు. దీంతో తెరవెనుక ఏదో జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయి.జగన్మోహన్ రెడ్డితో షర్మిల ను కలిపేందుకు కుటుంబ పెద్దలతో పాటు శ్రేయోభిలాషులు రంగంలోకి దిగినట్లు ప్రచారం నడుస్తోంది. అదే సమయంలో షర్మిల కుమారుడు కుటుంబంతో ఫోటోలకు దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. కొద్ది రోజుల కిందట షర్మిల కుమారుడు వివాహ వేడుకలు జరిగాయి. అయితే ఆ వేడుకలకు జగన్ హాజరు కాలేదు. అంతకుముందు నిశ్చితార్థ వేడుకలకు మాత్రం జగన్ దంపతులు హాజరయ్యారు. మేనల్లుడికి శుభాకాంక్షలు తెలిపారు. అప్పట్లో కూడా జగన్మోహన్ రెడ్డితో ఫోటోలు దిగేందుకు షర్మిల అయిష్టత చూపినట్లు సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. అయితే ఈ మధ్యన ఇద్దరికీ పొలిటికల్ డ్యామేజ్ జరగడంతో సంధి కుదిర్చినట్లు ప్రచారం నడిచింది. ఇటువంటి సమయంలోనే జగన్ ఫ్యామిలీతో షర్మిల కుమారుడు కనిపించడం కొత్త చర్చకు దారితీస్తోంది. మున్ముందు ఆ కుటుంబ పరిణామాలు మారే అవకాశం ఉంది. మరో వైపు గతంలో కూడా అనేక రాజకీయ కుటుంబాల్లో ఇలాంటి పరిస్థితులు కనిపించాయి. కానీ జగన్-షర్మిల వ్యవహారం మాత్రం సాధారణ రాజకీయ విభేదాలను దాటి వ్యక్తిగత స్థాయికి వెళ్లిందనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. అందుకే ఈ అంశం ఎప్పటికప్పుడు చర్చకు వస్తూనే ఉంది. రెండు మూడు సంవత్సరాలుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం అసలైన వైఎస్సార్ అభిమానులను బాధపెడుతోంది. తప్పు ఎవరిది, కారణం ఏమిటి అన్నది వేరే విషయం అయినా, ఒకప్పుడు కలిసి రాజకీయంగా ప్రయాణించిన అన్నా చెల్లెళ్లు ఇలా విడివిడిగా ఉండటం వారికి నచ్చడం లేదు. ఎప్పటికైనా ఈ కుటుంబం మళ్లీ ఒక్కటవ్వాలని, పరస్పర విభేదాలు పక్కన పెట్టాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు.సాధారణంగా "నీటి కంటే రక్తం చిక్కన" అనే మాట రాజకీయాల్లో కూడా చాలాసార్లు నిజమైంది. గతంలో తీవ్రంగా విభేదించిన రాజకీయ నేతలు, కుటుంబ సభ్యులు కాలక్రమంలో మళ్లీ కలిసిన సందర్భాలు ఉన్నాయి. ఆ కోణంలో చూస్తే జగన్, షర్మిల కూడా భవిష్యత్తులో కలిసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అది ఎప్పుడు జరుగుతుందన్నది మాత్రం ఎవరూ స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. ఇద్దరూ తమ తమ అభిప్రాయాల్లో గట్టి పట్టుదలతో ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో కడప జిల్లాకు చెందిన వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయన మాట్లాడుతూ జగన్‌కు తన చెల్లెలంటే ప్రత్యేక అభిమానం ఉందని, కుటుంబాన్ని ఎప్పుడూ గొప్పగా భావించే వ్యక్తి అని తెలిపారు. తాను జగన్‌ను దగ్గరగా చూశానని, ఆయన ఎప్పుడూ కావాలని తప్పులు చేసే మనిషి కాదని అన్నారు. తన అనుభవం ప్రకారం జగన్ ఇతరులకు మేలు చేయాలనే ఆలోచనతోనే పనిచేస్తారని వ్యాఖ్యానించారు. అందుకే అన్నా చెల్లెళ్లు మళ్లీ కలిసే అవకాశాన్ని కొట్టిపారేయలేమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా షర్మిల ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగాబాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆమె ప్రధానంగా అధికార కూటమిపైనే విమర్శలు చేస్తూ వస్తున్నారు. జగన్ గురించి కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి కానీ ఆమె బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం లేదు. ఒక రాజకీయ పార్టీ నేతగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడం సహజమేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. గతంలో వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల ఇప్పుడు వైఖరిలో మార్పు చూపుతున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తంగా చూస్తే, జగన్- షర్మిల మళ్లీ కలవాలని కోరుకునే భావన రాజకీయాల్లోనూ, ప్రజల్లోనూ ఉంది. అలాంటి పరిణామం జరిగితే అది సానుకూల మార్పుగా భావిస్తారు. ఇది సాధ్యమవుతుందా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి. కానీ ఈ అంశం చర్చలో ఉండటం మాత్రం ఆ కుటుంబంపై ఉన్న అభిమానం ఎంత బలంగా ఉందో చెప్పే సంకేతంగా కనిపిస్తోంది.

## భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు..

**దేవనకొండ,తెలంగాణ దిశ :** భారత గడ్డపై సిపిఐ వందేళు పూర్తి చేసుకొని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భముగా ప్రజా పోరాటాలు నిరంతరం కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి పేర్కొన్నారు. దేవనకొండ మండల కేంద్రంలో సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు సంత మార్కెట్ నుండి బస్టాండ్ మీదుగా సిపిఐ కార్యాలయం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ కార్యాలయం ముందు అరుణపతాకాన్ని సీనియర్ నాయకులు కే. మద్దిలేటి శెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియా డారు. 1925 వ తేదీన కాన్పూర్ లో సిపిఐ ఆర్భవించింద న్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఐ అన్నారు. నేటితో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందని తెలిపారు. దేశంలో నాటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సిపిఐ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా పార్లమెంట్ భవనం ప్రారంభించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని అన్నారు.దేశంలో, రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టుల సాధనలో పోరాటాలు చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడిన పార్టీ సిపిఐ అన్నారు. వెట్టిచాకిరి విముక్తికై, నిరంకుశ నైజాం నవాబును గద్దె దించడానికి మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ పార్టీ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బజారి, నరసింహులు, కిష్టన్న, వీరాంజి, హరిచంద్ర, దస్తగిరి, నరసింహులు, తిక్కయ్య, నాగరాజు, కందప్ప, రాజశేఖర్, కృష్ణ, శేఖర్, రామాంజి ,భాస్కర్, హనుమప్ప, నాగన్న, ప్రసాదు, రఫీ, మధు, ఆచారి, ఓంకార్, మహదేవ్, మహేష్, శ్రీనివాసులు, కోదండ, గోపాల్, రామంజి, విజయ్, చంటి, నాగేష్, ఖాదర్, లక్ష్మన్న, రమేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మామూళ్ల మత్తులో మైనింగ్, రెవెన్యూ శాఖలు!

**మహబూబ్ నగర్,తెలంగాణ దిశ :** రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేరుతో తన అనుచర వర్గం పెద్దకొత్తపల్లి మండల కేంద్రం లో మట్టి దందాకు తెర లేపుతోంది. అధికార పార్టీ మాదే మంత్రి మావాడే నంటూ పగలు రాత్రి అని తేడా లేకుండా ప్రభుత్వ భూములు, గుట్టలను ధ్వంసం చేస్తూ అడ్డగోలుగా భారీ హిటాచీలతో గోతులు తీసి టిప్పర్ల ద్వారా మట్టి సరఫరా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోట్లు వెనకేసుకుంటున్నారు.రాత్రుళ్ళు టిప్పర్లు, పగలు ట్రాక్టర్లు రోడ్ల నిండా హంగామా చేస్తున్నాయి. అడిగిన అధికారులకు మంత్రి మావాడే అంటూ జవాబిస్తూ జాతీయ రహదారి నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో తమకు నచ్చినట్లు మట్టిని తరలిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇతరులకు మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటు న్నారు.నిబంధనల ప్రకారం మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలి కానీ అధికార పార్టీ అండ దండ పుష్కలంగా ఉందంటూ కొంతమంది మండల, జిల్లా స్థాయి అధికారులతో లోపా యికారి ఒప్పందాలు చేసుకొని కాంగ్రెస్ ఖద్దరు నేతలు పగలు రాత్రి అని తేడా లేకుండా మట్టి తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దగ్గర్లోని ఇతర రైతుల పంట పొలాల గుండా అక్రమంగా ప్రయాణిస్తూ ప్రశ్నించిన వారిని టిప్పర్ తో తొక్కిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ తమ వెనకాల మంత్రి అండదండలు ఉన్నాయంటూ ఇతర పార్టీ లీడర్లను కూడా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ మధ్య జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ పోటీ చేసి అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి గోరంగా పరాజయం పాలైనట్లు అందుకు ప్రధాన కారణం అక్రమ మట్టి తరలింపు, అహంకారం, దౌర్జన్యాలేనని బాహాటంగా చర్చించుకుంటు న్నారు. అయినప్పటికీ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఇలాంటివారిని ప్రోత్సహిస్తున్నారా అని సామాన్యులు ముక్కున వేలేసుకుంటున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ భూములు, గుట్టలు ధ్వంసం అవుతున్న సంబంధిత మండలాల రెవెన్యూ అధికారులు జిల్లా మైనింగ్ శాఖ అధికారులు పోలీసు అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వెనక అవినీతి ముడుపుల మతలబు ఉందని చర్చ జరుగుతుంది. తెలకపల్లి మండలం రామగిరి గుట్టలు, తూడుకుర్తి గ్రామంలోని ఎర్రగుట్టలు, గన్యాకుల గ్రామంలోని గుట్టలు, పెద్దకొత్తపల్లి మండల పరిసరాల్లోని కుమ్మరి గుట్టలు, కోడేర్ ఇతర ప్రాంతాల్లో సహజ సిద్ధంగా ఏర్పడిన భారీ కొండలను సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధ్వంసం చేసి మట్టి దందాకు తెర లేపారు. నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు ఒక్కో ప్రాంతంలో గుట్టలను తవ్వుకోవడం కోసం తెర వెనక ధర నిర్ణయించి భారీ మొత్తంలో ముడుపులు అందుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆయా ప్రాంతావాసులు తరచూ రెవెన్యూ పోలీస్ మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందినా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలించడం కోసం రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు ఇతర ప్రైవేటు వ్యక్తుల చేత అద్దె పద్ధతిన టిప్పర్లను కూడా ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే ఒక సామాన్యుడు ట్రాక్టర్ మట్టి తీసేందుకు ప్రయత్నించినా వెంటనే వాలిపోయే రెవెన్యూ, పెద్ద మొత్తంలో గోతులు తీసినా ఎందుకు స్పందించడం లేదో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతోంది. మట్టి మాఫియా చెప్తున్నట్లుగా ఇందుకు నిజంగానే మంత్రి అండగా నిలిచాడా అన్న అనుమానాలు లేకపోలేదు.బిఆర్ఎస్ నేతల అవినీతి అక్రమాలు ఆగడాలను విసిగి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన ప్రజలకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమైన నేతల అనుచరులు చేస్తున్న అరాచకాలు భంగపాటుకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మట్టి దందాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు వాతావరణ సమతుల్యత దెబ్బతిని భారీ వృక్షాలు నేలకూలి ఇతర జీవరాసులు కూడా మృత్యువాత పడే ప్రమాదం లేకపోలేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయా గ్రామ పంచాయతీలు పరిపాలన పగ్గాలు చేతబట్టిన నేపథ్యంలో ఇప్పటికైనా ఈ అక్రమాలకు కళ్లెం పడుతుందా వేచి చూడాలి.

## పొలిటికల్ థ్రిల్లర్ గా దానం నాగేందర్ సీరియల్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. ముఖ్యంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారం ఒక పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది. సాంకేతిక అంశాల సాకుతో కొందరు ఎమ్మెల్యేలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా, దానం నాగేందర్ విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఆయన తీసుకున్న నిర్ణయం, ఇప్పుడు ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఐదుగురు ఎమ్మెల్యేల విషయంలో ఇచ్చిన రూలింగ్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారలేదని స్పీకర్ తేల్చిచెప్పినప్పటికీ, మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇందులో అందరి దృష్టి దానం నాగేందర్‌పైనే ఉంది. ఎందుకంటే ఆయన కేవలం పార్టీ కండువా కప్పుకోవడమే కాదు, ఏకంగా కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత వేటుకు తిరుగులేని సాక్ష్యం.బిఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేశారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా ఉండి, మరో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేయడం అనేది ఫిరాయింపుల నిరోధక చట్టం కింద నేరుగా అనర్హతకు దారితీస్తుంది. స్పీకర్ నుంచి నోటీసులు అందినప్పటికీ దానం ఇప్పటివరకు వివరణ ఇవ్వకపోవడం గమనార్హం.అయితే, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచాయి. "నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్-ఎంఐఎం కలిసి 300 డివిజన్లలో గెలుస్తాయి" అని ఆయన ప్రకటించడం ద్వారా తన రాజకీయ గమ్యంపై స్పష్టత ఇచ్చేశారు. అంటే స్పీకర్ తనపై నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడకుండా, తానే ఒక అడుగు ముందుకేయాలని దానం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.దానం నాగేందర్ ఇప్పుడు రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ అనర్హత వేటు వేస్తే, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అలా కాకుండా, ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే.. ప్రజల్లోకి నైతికతతో వెళ్ళినట్లు ఉంటుంది. ఉప ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసేందుకు అర్హత లభిస్తుంది. కోర్టు కేసులు, అనర్హత వేటు ముప్పు నుంచి శాశ్వతంగా బయటపడవచ్చు. దానం నాగేందర్ కేవలం ఖైరతాబాద్‌కే పరిమితం కాకుండా, గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా తన పట్టు నిలుపుకోవాలని చూస్తున్నారు. 300 డివిజన్లలో ప్రచారం చేస్తానని ప్రకటించడం ద్వారా, తాను కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదగాలని కోరుకుంటున్నట్లు అర్థమవుతోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం ద్వారా తన ప్రాధాన్యతను నిరూపించుకోవాలని ఆయన ప్లాన్. ఒకవేళ దానం నాగేందర్ రాజీనామా చేసి ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తే, అది తెలంగాణ రాజకీయాల్లో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకోవడానికి ఇది ఒక పరీక్ష.దానం నాగేందర్ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే అనర్హతకు

సంబంధించిన అంశం కాదు. ఇది తెలంగాణలో రాబోయే రాజకీయ సమీకరణాలకు దిక్సూచి. స్పీకర్ నిర్ణయం కంటే ముందే ఆయన రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగితే, అది రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనమే అవుతుంది. దానం తీసుకునే ఈ బోల్డ్ స్టెప్ సక్సెస్ అయితే, మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కూడా అది ఒక మార్గదర్శకంగా మారే అవకాశం ఉంది.

## ఎక్కడ నుంచైనా ఔటర్ కు..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్ నగరవాసుల ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు హెచ్ఎండీఏ సరికొత్త ఎలివేటెడ్ కారిడార్లను ప్రతిపాదించింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుండి గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు పది కిలోమీటర్ల మేర ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించనున్నారు. అలాగే, షేక్‌పేట్ నాలా నుండి గండిపేట సీబీఐటీ వరకు 200 అడుగుల రహదారి విస్తరణతో పాటు భవిష్యత్తులో ఎలివేటెడ్ కారిడార్‌ను డిజైన్ చేస్తున్నారు. ఇప్పటికే ప్యారడైజ్ నుండి శామీర్‌పేట వరకు 18.5 కిలోమీటర్ల కారిడార్ పనులు ఖరారయ్యాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నగరం నడిబొడ్డు నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు సిగ్నల్ లేకుండా అతి తక్కువ సమయ ంలో చేరుకోవచ్చు.హైదరాబాద్ నగరం శరవేగంగా విస్తరిస్తున్న తరుణంలో.. కోర్ సిటీ నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవడం వాహనదారులకు పెద్ద సవాలుగా మారింది. ప్రస్తుతం ఉన్న రహదారులు పెరుగుతున్న వాహనాల రద్దీని తట్టుకోలేకపోతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ భారీ ఎలివేటెడ్ కారిడార్లు , ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.నగరం నడిబొడ్డు నుండి ఐటీ కారిడార్‌కు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సిద్ధం చేసింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుండి గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లేలా ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించనున్నారు. ఈ రహదారి ఫిలింనగర్, జడ్జెస్ కాలనీ, దుర్గం చెరువు పక్క నుండి టి-హబ్ మీదుగా సాగుతుంది. సుమారు 10 కిలోమీటర్ల పొడవుండే ఈ మార్గంలో 7 కిలోమీటర్ల మేర అత్యాధునిక స్టీల్ బ్రిడ్జి నిర్మిస్తారు. ఎక్కడా సిగ్నల్ లేకుండా నేరుగా ఔటర్ చేరుకునేలా దీనిని రూపొందిస్తున్నారు.మెహదీపట్నం, టోలిచౌకి నుండి గండిపేట వైపు వెళ్లే వాహనాల కోసం ప్రత్యామ్నాయ మార్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. షేక్‌పేట్ నాలా నుండి మణికొండ పైప్‌లైన్ రోడ్డు మీదుగా గండిపేటలోని సీబీఐటీ కాలేజీ వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును 200 అడుగులకు విస్తరించనున్నారు. ఈ వెడల్పైన రహదారిపై భవిష్యత్తులో 7 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేలా డిజైన్ చేస్తున్నారు. ఇది పూర్తయితే పాత ముంబై హైవేపై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది.సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి శామీర్‌పేట ఔటర్ జంక్షన్ వరకు 18.5 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. సుమారు 2,232 కోట్ల రూపాయలతో చేపట్టే ఈ ప్రాజెక్టులో 11.65 కిలోమీటర్ల ఆరు వరుసల ఫ్లైఓవర్ ఉంటుంది. హకీంపేట వద్ద భూగర్భ టన్నెల్ నిర్మాణం ఈ ప్రాజెక్టులో మరో ప్రత్యేకత. ఈ కారిడార్ పూర్తయితే కరీంనగర్, నిజామాబాద్, సిద్దిపేట వైపు నుండి వచ్చే వాహనాలు నగరం లోపలికి వేగంగా రావచ్చు. దీనిని 24 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.హైదరాబాద్‌లో ఈ ఎలివేటెడ్ కారిడార్లు ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా.. నగర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావం చూపుతాయి. గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో పని చేసే లక్షలాది మంది ఉద్యోగులకు ఈ కొత్త కనెక్టివిటీ రోడ్లు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. ట్రాఫిక్ జాంలు తగ్గడం వల్ల ఇంధన వినియోగం తగ్గి.. నగరంలో వాయు కాలుష్యం తగ్గుముఖం పడుతుంది.మణికొండ, గండిపేట, శామీర్‌పేట పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటం వల్ల ఆయా ప్రాంతాల్లో నివాస గృహాలకు డిమాండ్ పెరుగుతుంది. మెట్రో రైలు, ఈ కొత్త ఎలివేటెడ్ కారిడార్ల మధ్య అనుసంధానం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నగరం నలుమూలల నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు గ్రీన్ ఛానెల్ కనెక్టివిటీని ఏర్పాటు చేయడం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలున్న నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.

## మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా హైదరాబాద్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలనాపరమైన సంస్కరణలకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. డివిజన్ల పునర్విభజన ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకోవడంతో.. క్షేత్రస్థాయిలో పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జోన్లు, సర్కిళ్ల సంఖ్యను భారీగా పెంచాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ నిర్ణయించారు. ఈ ప్రతిపాదిత ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడమే తరువాయి.. వారం రోజుల్లో కొత్త సర్కిళ్లు, జోన్ల హద్దులను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.గతంలో 650 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న జీహెచ్ఎంసీ.. ఇటీవల 27 శివారు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల విలీనంతో ఏకంగా 2,053 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ప్రస్తుతం ఆరు జోన్లు, 30 సర్కిళ్ల ద్వారా సాగుతున్న పరిపాలన ఇంత భారీ విస్తీర్ణానికి సరిపోవడం లేదని అధికారులు గుర్తించారు. ముఖ్యంగా ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం నుంచి పెద్దఅంబర్‌పేట్ వంటి సుదూర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, వీధిలైట్లు, రహదారుల పనులను పర్యవేక్షించడం జోనల్ కమిషనర్లకు సవాలుగా మారింది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రస్తుతమున్న 6 జోన్లను 12కు, 30 సర్కిళ్లను 60కి పెంచాలని నిర్ణయించారు. దీనివల్ల ప్రతి జోన్ పరిధిలో సగటున ఐదు సర్కి ళ్లు ఉండి, పర్యవేక్షణ మరింత సులభతరం కానుంది.వచ్చే ఏడాది జనవరి నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభం కానుంది. ఒకసారి జనగణన మొదలైతే, తదుపరి రెండేళ్ల వరకు డివిజన్ల మార్పులు లేదా పునర్విభజన చేపట్టడం సాధ్యపడదు. ఈ సాంకేతిక ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని.. ప్రభుత్వం అత్యంత వేగంగా శివారు ప్రాంతాల విలీనాన్ని పూర్తి చేసి పునర్విభజన ప్రక్రియను కొలిక్కి తెచ్చింది. ఈ వ్యవస్థీకరణ కేవలం సౌలభ్యం కోసం మాత్రమే కాకుండా.. భవిష్యత్తులో జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర మహానగరపాలక సంస్థలుగా విభజించాలనే ప్రభుత్వ దీర్ఘకాలిక వ్యూహానికి పునాదిగా కనిపిస్తోంది. ప్రభుత్వ ప్రాథమిక ఆలోచన ప్రకారం.. మూసీ నదిని సరిహద్దుగా తీసుకుని నగర విభజన జరగనుంది. మూసీకి దక్షిణాన ఉన్న ప్రాంతాలన్నింటినీ కలిపి ఒక కార్పొరేషన్‌గా దీనికి 'జీహెచ్ఎంసీ' పేరునే కొనసాగించే అవకాశం ఉంది. ఉత్తరాన ఉన్న ప్రాంతాలను సికింద్రాబాద్, సైబరాబాద్ పేరుతో మరో రెండు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసే దిశగా కసరత్తు సాగుతోంది. ఈ చారిత్రాత్మక మార్పు ద్వారా నగరంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయించడం, ట్రాఫిక్, వ్యర్థాల నిర్వహణ వంటి సమస్యలను స్థానికంగానే పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. ఈ పునర్ వ్యవస్థీకరణ పూర్తయితే.. హైదరాబాద్ మహానగరం పాలనాపరంగా సరికొత్త రూపురేఖలను సంతరించుకోనుంది.

## అవినీతిలో అగ్రస్థానం రెవెన్యూ, ఇరిగేషన్ లదే

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణలో అవినీతి తిమింగలాల వేటలో ఏసీబీ అధికారులు ఈ ఏడాది దూకుడు పెంచారు. 2025లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 220 కంటే ఎక్కువ కేసులు నమోదు కాగా.. సుమారు 190మందికి పైగాప్రభుత్వఉద్యోగులను అధికారులు అరెస్ట్ చేశారు. ముఖ్యంగా ఇరిగేషన్, రెవెన్యూ శాఖల్లోనే లంచం కేసులు ఎక్కువగా వెలుగుచూశాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో దాదాపు రూ.58 కోట్లవిలువైన డాక్యుమెంట్లను సీజ్ చేయగా.. వీటి బహిరంగ మార్కెట్ విలువ రూ. 500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా.లంచం అడిగే అధికారుల సమాచారాన్ని 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలనిఅధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణలో అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తన పోరాటాన్ని ఉధృతం చేసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యులను ఇబ్బంది పెడుతూ లంచాలకు అలవాటు పడిన అధికా రుల భరతం పట్టడంలో అధికారులు ఈ ఏడాది సరికొత్త రికార్డులను సృష్టించారు. 2025 సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఏసీబీ అధికారులు 220 కంటే ఎక్కువ కేసులు నమోదు చేశారు. ఇది గత ఏడాదితో పోలిస్తే భారీ పెరుగుదల.ఈ కేసులలో భాగంగా దాదాపు 150 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. పట్టుబడిన కేసులలో అధిక శాతం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినవే. 2024లో మొత్తం 152 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఆ సంఖ్య ఇప్పటికే 220 దాటిపోయింది. అంటే దాదాపు 100 కేసులు అదనంగా నమోదయ్యాయి.ఈ ఏడాది దాడులలో కొన్ని శాఖలకు చెందిన అధికారులు అక్రమ సంపాదనలో రికార్డులు సృష్టించారు. నీటి పారుదల శాఖ, రెవెన్యూ విభాగాల్లో అత్యధికంగా లంచం కేసులు వెలుగుచూశాయి. భూముల వ్యవహారాలు, ప్రాజెక్టుల బిల్లుల క్లియరెన్స్ కోసం సామాన్యులను వేధించిన అధికారులు ఏసీబీ వలలో చిక్కారు. ఇటీవల రవాణా శాఖలో జరిగిన సోదాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఒకే అధికారి వద్ద వందల కోట్ల అక్రమాస్తులు బయటపడటం అధికారులనే విస్మయానికి గురిచేసింది. కేవలం లంచం మాత్రమే కాకుండా.. అక్రమంగా కోట్లు కూడబెట్టిన 17 మంది పైగా ఉన్నతాధికారులపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదయ్యాయి. వీరి నుండి కేజీల కొద్దీ బంగారం, భారీగా నగదు, స్థిర ఆస్తులను ఏసీబీ సీజ్ చేసింది.అవినీతి రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ఏసీబీకి పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఫిర్యాదులను స్వీకరించడానికి వాట్సాప్,టోల్ ఫ్రీ నంబర్లను అధికారులు అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల బాధితులు భయం లేకుండా ముందుకు వస్తున్నారు. లంచగొండి అధికారులను అరెస్ట్ చేయడమే కాకుండా.. వారిని సర్వీసు నుండి తొలగించేలా..

వారి ఆస్తులను జప్తు చేసేలా చట్టపరమైన చర్యలను వేగవంతం చేశారు.ఏదైనా ప్రభుత్వ పని కోసం అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. లంచం ఇవ్వడం కూడా నేరమేనని.. అందుకే వ్యవస్థను ప్రక్షాళన చేయడంలో ప్రజలు సహకరించాలని కోరుతున్నారు. ఏసీబీ చేపట్టిన ఈ మెరుపు దాడులతో ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లోని అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

## మద్యం-పొగాకుతో భారీ ముప్పు

**- వాటితోనే 62 శాతం నోటి కేన్సర్ కేసులు**

**- యువతలో పెరుగుతున్న ప్రమాదం : అధ్యయనం**



న్యూఢిల్లీ: భారత్లో నోటి క్యాన్సర్ కేసుల్లో సుమారు 62 శాతం మద్య పానం (ఆల్కహాల్), పొగాకు (గుట్కా, ఖైనీ, పాన్ వంటి పొగాకు పదార్థాలు) వినియోగం వల్లనే జరుగుతున్నాయని ఒక అధ్యయనం వెల్లడించింది. ఈ అధ్యయనాన్ని మహారాష్ట్రలోని సెంటర్ ఫర్ క్యాన్సర్ ఎపిడెమియాలజీ, హెరీమీ భాభా నేషనల్ ఇన్స్టిట్యూట్ పరిశోధక బృందం నిర్వహించింది. ఈ అధ్యయన ఫలితాలను బీఎంజే గ్లోబల్ హెల్త్ జర్నల్లో ప్రచురితమయ్యాయి. తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి.

మద్యం తక్కువ మోతాదైనా ప్రమాదమే: ఈ పరిశోదన ప్రకారం.. రోజుకు రెండు గ్రాముల కంటే తక్కువ మోతాదులో బీరు తీసుకున్నా కూడా బక్కల్ మ్యూకోసా క్యాన్సర్ (బిఎంసి)

ముప్పు పెరుగుతుంది. రోజుకు తొమ్మిది గ్రాముల మద్యం (సుమారు ఒక స్టాండర్డ్ డ్రింగ్కు సమానం) సేవిస్తే నోటి 2 నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం సుమారు 50 శాతం వరకు పెరుగుతుంది. దేశవ్యాప్తంగా నోటి క్యాన్సర్ కేసుల్లో 62 శాతం వరకు మద్యపానానికి పొగాకు తోడవటం వల్లనే జరుగుతున్నది.

రాష్ట్రాలవారీగా ప్రభావం: దేశవ్యాప్తంగా బక్కల్ మ్యూకోసా క్యాన్సర్ కేసుల్లో 11.5 శాతం మద్యానికి సంబంధించినవిగా గుర్తించబడ్డాయి. అంటే పది కేసుల్లో ఒకటికి పైగా ఇవే అన్నమాట. అయితే మేఘాలయ, అసోం, మధ్యప్రదేశ్, వంటి రాష్ట్రాలో ఇది 14 శాతం వరకు ఉండటం గమనార్హం. ఇక మద్యం వినియోగం అధికంగా ఉన్న రాష్ట్రంగా అరుణాచల్ ప్రదేశ్ (26 శాతం) నిలవగా.. గుజరాత్ (4 శాతం)లో మద్యం వినియోగం చాలా తక్కువగా ఉన్నది.

భారత్లో నోటి క్యాన్సర్ పరిస్థితి: 2022 నాటికి ప్రపంచవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల కొత్త నోటి క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. భారత్లో ఇది రెండో అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రతి ఏడాది సుమారు 1,43,759 కేసులు, 79,979 మరణాలు నమోదవుతున్నాయి. భారత్లోలో నోటి క్యాన్సర్ ప్రధాన రూపం బీఎంసీ. ఇక్కడ దీని మనుగడ రేటు తక్కువగానే ఉన్నప్పటికీ.. ఐదేళ్ల నికర మనుగడ రేటు 43 శాతంగా ఉన్నది.

యువతలోనూ పెరుగుతున్న ప్రమాదం: ఈ పరిశోధనలో పాల్గొన్నవారు ఎక్కువ మంది 35-54 ఏండ్ల వయసువారే. అయితే నోటి క్యాన్సర్ కేసుల్లో దాదాపు 46 శాతం మంది 25-45 ఏండ్ల వయసున్న యువత ఉండడం ఆందోళన కలిగించే అంశంగా పరిశోధకులు పేర్కొన్నారు. మద్యం సేవించనివారితో పోలిస్తే.. మద్యం సేవించేవారిలో నోటి క్యాన్సర్ ప్రమాదం 68 శాతం ఎక్కువగా ఉన్నది. అంతర్జాతీయ బ్రాండ్ల మద్యం తీసుకునేవారిలో ఇది 72 శాతం, స్థానికంగా తయారయ్యే మద్యం సేవించేవారిలో 87 శాతం వరకు ప్రమాదం పెరుగుతుందని అధ్యయనం హెచ్చరించింది. తాజా అధ్యయనం మద్యం, పొగాకు వల్ల కలిగే అనర్థాలను నొక్కి చెప్తున్నదని వైద్య నిపుణులు చెప్తున్నారు. కాబట్టి వాటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా దేశ యువత వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదనీ, లేకపోతే క్యాన్సర్ బారిన పడే ప్రమాదముంటుందని హెచ్చరిస్తున్నారు. మద్యం తక్కువ మోతాదు అయినా నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందనీ, దానికి పొగాకు కూడా తోడైతే బీఎంసీ కేసులు తీవ్రమవుతాయన్న విషయాన్ని వైద్య నిపుణులు హైలెట్ చేస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో నివారణ ఒక్కటే ఉత్తమమైన మార్గమని అంటున్నారు.

## జిల్లాలో విద్యుత్ శాఖ అలసత్వం..

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వ్యవసాయం చేస్తున్న రైతులు



**మహబూబ్ నగర్,తెలంగాణ దిశ :** మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం ముస్టోనిపల్లి సమీపంలో పొలాలకు వెళ్లే విద్యుత్ లైన్లు అన్ని కూడా ఇక్కడి రైతులకు మృత్యు శకటాలుగా మారుతున్నాయి. గత రెండు సంవత్సరాల కాలంగా పొలాల్లోని విద్యుత్ లైన్లు వేలాడుతూ భూమి మీదకు పడిపోతున్నాయి.

ఈ పొలాల్లో విద్యుత్ షాక్ తో గొర్రేలు కూడా మరణించిన సంఘటనలు లేకపోలేదు.అయితే విద్యుత్ అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగిన కూడా సమస్య పరిష్కారం దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ముస్టోని పల్లి సబ్ స్టేషన్

చుట్టుముట్టు పరిసర ప్రాంతంలోని రైతుల పోలాల్లో పూర్తిగా ఇదే పరిస్థితి ఉంది.ఇక్కడ వేలాడుతున్న కరెంట్ వైర్లు కట్టెలతో కాసారాలు బిగించి మరి రైతులు పంటలు సాగు చేస్తున్నారు. విద్యుత్ వైర్లు కిందికి ఉండటం కారణంగా పొలాల్లో పనిచేసేందుకు ట్రాక్టర్లు మరియు కూలీలు రావడం లేదని రైతులు వాపోతున్నారు.

భూత్పూర్ విద్యుత్ అధికారి వింత సమాధానం..: రెండు సంవత్సరాలుగా ఇదే సమస్యతో ఇబ్బంది పడుతూ ఆధికారుల చుట్టూ తిరిగిన ఏ మాత్రం పట్టించుకోవడం లేదని పైగా రైతులు పనులకు అప్పుడే బిల్లుల రావు అంటూ సమాధానం ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీరు కట్టే బిల్లులు ఎంత అని వెటకారపు సమాధానం ఇస్తున్నారని రైతులు అంటున్నారు. ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తాం అన్న కూడా వాళ్లు పనులు చేస్తారా అంటూ భూత్పూర్ విద్యుత్ అధికారులు వింత సమాధానాలు ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు. భూత్పూర్ మండలం లో చాలా చోట్ల ట్రాన్స్ ఫార్మర్లు సైతం ప్రమాదంగా మార్చారని ఆరోపిస్తున్నారు. పలు మార్లు సమస్య పరిష్కారం కోసం కార్యాలయం చుట్టూ తిరిగిన ఏఈ ఉండరు అని ఫోన్ చేసినా లిఫ్ట్ చేయరు అని భూత్పూర్ మండలం రైతులు అంటున్నారు.

### పావురాలకు గింజలు చల్లిన వ్యక్తికి 5వేల జరిమానా

ముంబై: బహిరంగ ప్రదేశంలో పావురాలకు తిండి గింజలు చల్లిన ఓ ముంబై వ్యాపారవేత్తకు స్థానిక కోర్టు 5 వేల జరిమానా విధించింది. ప్రమాదకరమైన వ్యాధులు వ్యాప్తి చెందడానికి అతను కారణం అవుతున్నట్లు కోర్టు పేర్కొన్నది. ముంబై నగరంలో అనేక ప్రాంతాల్లో పావురాలకు గింజలు చల్లడంపై మున్సిపాల్టీ నిషేధం విధించింది. పావురాలకు గింజలు వేయడం ఓ న్యూసెన్స్‌గా మారిందని, ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతోందని మున్సిపాల్టీ ఆ నిర్ణయం తీసుకున్నది. అయితే మూసివేసిన ఖబూతర్‌ఖాన్ వద్ద దాదార్‌కు చెందిన 52 ఏళ్ల వ్యక్తి నితిన్ సేత్ ఆగస్టు ఒకటో తేదీన పావురాలకు తిండి గింజలు వేశాడు. అదనపు చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ వీయూ మిసాల్ అతన్ని దోషిగా తేల్చారు. అయితే క్షమాపణ కోరడంతో అతనికి కోర్టు 5 వేల జరిమానా విధించింది. బహిరంగంగా పక్షకులకు ఫీడింగ్ చేయడం వల్ల మనుషులకు ప్రమాదకరంగా మారినట్లు కోర్టు చెప్పింది.

# మంటల్లో కార్తీక్ రాజు.. విలయ తాండవం




తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ కార్తీక్ రాజు. కౌసల్య కృష్ణమూర్తి, అథర్వ సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు కార్తీక్ రాజు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న కార్తీక్ రాజు నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి విలయ తాండవం. ఈ మూవీకి వీఎస్ వాసు దర్శకత్వం వహిస్తున్నాడు. పార్వతి అరుణ్, పుష్ప ఫేం జగదీష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బ్యాక్‌డ్రాప్‌లో మంటలు, ఆ మంటల్లో కాలిపోతున్న వస్తువులు, కింద పడిపోయి ఉన్న ఫొటోఫ్రేమ్, హీరో తలకు కట్టు, ఓ చేతిపై మంటలు చెలరేగడం వంటి దృశ్యాలను చూడొచ్చు.

కార్తీక్ రాజు క్యారెక్టర్ ఏదో సీరియస్ టాపిక్‌పై ఇంటెన్స్ గా సాగబోతున్నట్టు పోస్టర్ హింట్ ఇచ్చేస్తుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని మేకర్స్ పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ప్రొడక్షన్ నెంబర్ 1గా వస్తోన్న ఈ చిత్రాన్ని మందల ధర్మారావు, గుంపు భాస్కర రావు జీఎంఆర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

# రూ. 1000 కోట్ల క్లబ్‌లో 'ధురంధర్'



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21రోజుల్లోనే ఈ చిత్రంప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల (గ్రాస్) వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ.789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళు రాబట్టిన ఈచిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్' 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ 'యానిమల్' రికార్డులను ఈ చిత్రం అధిగమించింది.

'ఉరి' వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.

# కేవలం గోధుమ చపాతీలే కాదు..
## వీటితోనూ చపాతీలను చేసి తినవచ్చు



మన తీసుకునే ఆహారాల్లో చపాతీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని చెప్పవచ్చు. గోధుమలతో చేసే ఈ చపాతీలు చాలా రుచిగా ఉంటాయి. భారతీయుల వంటకాల్లో ఇవి ఎంతో ముఖ్యమైనవని చెప్పవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, బరువు తగ్గడంలో, శరీరానికి కావల్సిన శక్తిని అందించడంలో ఇలా వివిధ రకాలుగా చపాతీలు మనకు సహాయపడతాయి. అయితే బరువు తగ్గడానికి తరచూ గోధుమలతో చేసే చపాతీలే కాకుండా మనం ఇతర ధాన్యాలతో చేసిన చపాతీలను కూడా ఆహారంగా తిన వచ్చు. గోధుమ చపాతీలకు ప్రత్యామ్నాయంగా మనం వీటిని తీసుకో వడం వల్ల మనం రుచితోపాటు అనేకఆరోగ్యప్రయోజనాలను పొంద వచ్చు. బరువు తగ్గడానికి గోధుమ చపాతీలకు బదులుగా తీసుకోదగిన ఇతరప్రత్యామ్నాయాల గురించిపోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

**ఓట్స్, రాగులు..:** ఓట్స్ గ్లూటెన్ రహిత ధాన్యం. వీటిలో విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గడంలో ఓట్స్ చపాతీ మనకు ఎంతగానో సహాయపడుతుంది. వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కొలెస్ట్రాల్ తో బాధపడే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. ఒక కప్పు ఓట్స్ ను మెత్తని పిండిగా చేసుకుని తగినన్ని నీళ్లు పోసి మెత్తగా కలుపుకోవాలి. తరువాత ఈ పిండితో చపాతీలు చేసుకోవాలి.

ఇలా ఓట్స్ తో చపాతీ చేసి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. బరువు తగ్గడానికి రాగి చపాతీలు చక్కగా పని చేస్తాయని చెప్పవచ్చు. వీటిలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. రాగి చపాతీలను తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. రాగి చపాతీలను చేసుకోవడానికి ఒక కప్పు రాగిపిండిలో గోరు వెచ్చని నీటిని వేసి కలపాలి. తరువాత పిండిని ముద్దలుగా చేసుకుని చపాతీలు చేసుకోవాలి. రాగి చపాతీలు రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా అందిస్తాయి.

**బార్లీ, నల్ల శనగలు..:** బార్లీతో చపాతీ చేసి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులోఉంచ డంలో, కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇలా అనేక రకాలుగా బార్లీ చపాతీ మనకు సహాయప డుతుంది. ఈ చపాతీని తయారు చేసుకోవడానికి ఒక గిన్నెలో బార్లీ పిండిని తీసుకుని గోరు వెచ్చని నీళ్లు పోసి కలపాలి. తరువాత ఈ పిండిని ముద్దలుగా చేసి చపాతీలు చేసుకోవాలి. నల్ల శనగలతో కూడా చపాతీలు తయారు చేసి తీసుకోవచ్చు. నల్ల శనగలతో చేసే చపాతీలను తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. శరీరానికి కావల్సిన ప్రోటీన్ అందుతుంది. దీని కోసం శనగలను పిండిగా చేసి అందులో నీరు లేదా పాలు లేదా పెరుగు వేసి కలిపి చపాతీలను తయారు చేసి తీసుకోవచ్చు. గోధుమలతో చేసే చపాతీల కంటే వీటిని తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు.

సాధారణంగా జొన్న రొట్టెలను కూడా చాలా మంది తింటూ ఉంటారు. జొన్న రొట్టెలను తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. జొన్నపిండిలో గోరు వెచ్చని నీటిని వేసి బాగా కలపాలి. తరువాత చపాతీ చేసి మీడియం మంటపై బాగా కాల్చుకోవాలి. జొన్న రొట్టెలను తీసుకోవడం వల్ల బరువు కూడా నియంత్రణలో ఉంటుంది.

# సినిమా

### మరింత ముదురుతున్న శివాజీ వ్యాఖ్యల దుమారం..
# అనసూయకు కరాటే కళ్యాణి ఇన్‌డైరెక్ట్ కౌంటర్



బిగ్‌బాస్ ఫేమ్, నటుడు శివాజీ హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. నిండుగా కప్పుకునే దుస్తుల్లోనే నిజమైన అందం ఉంటుందని, అసభ్యంగా అనిపించే దుస్తులు ధరిస్తే చూసేవాళ్లు బయటకు నవ్వినా లోపల మాత్రం విమర్శిస్తారని శివాజీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై పలువురు సినీ ప్రముఖులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఖండించారు. ఈ విషయంలో యాంకర్, నటి అనసూయ భరద్వాజ్‌తో పాటు గాయని చిన్మయి వంటి వారు శివాజీ వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శించారు. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు స్పష్టం చేశారు. అయితే ఇదే వివాదంలో కొంతమంది మాత్రం శివాజీకి మద్దతుగా నిలుస్తున్నారు. వారిలో నటి కరాటే కళ్యాణి కూడా ఒకరు. కరాటే కళ్యాణి మొదటి నుంచి శివాజీకి మద్దతుగా మాట్లాడుతూ వస్తోంది. ఆయన మాట్లాడిన దాంట్లో తప్పేమీ లేదని, హీరోయిన్లు పబ్లిక్ ఫంక్షన్లకు హాజరయ్యే సమయంలో కొంత హద్దు పాటించాలన్నదే శివాజీ ఉద్దేశమని పలు టీవీ ఛానల్ డిబేట్స్‌లో వ్యాఖ్యానించింది. వ్యక్తిగత స్వేచ్ఛకు తాను వ్యతిరేకం కాదని, అయితే పబ్లిక్ వేదికలపై సంయమనం అవసరమని ఆమె అభిప్రాయపడింది. ఈ క్రమంలో అనసూయను ఉద్దేశిస్తూ చేసిన కొన్ని వ్యాఖ్యలు మరింత వివాదానికి దారితీశాయి. ఇక ఈ అంశంపై శివాజీ ప్రెస్‌మీట్ నిర్వహించి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అనసూయకు కౌంటర్ ఇచ్చినట్లు ఆయన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. దీనిపై అనసూయ స్పందిస్తూ, తనపై వ్యాఖ్యలు చేసిన వారితో పాటు ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, లీగల్ నోటీసులు పంపిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కరాటే కళ్యాణి గురువారం సోషల్ మీడియాలో ఓ ఇండైరెక్ట్ పోస్ట్ పెట్టింది. అందులో అనసూయ పేరు ప్రస్తావించకపోయినా, 'కనసూయ' అంటూ పేర్కొనడం నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. "మంచిగా పద్ధతిగా ఉండమని చెప్పితే లీగల్ నోటీసులా? కేసులు వేయడం మాకూ తెలుసు" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కరాటే కళ్యాణి పోస్ట్‌ను అనసూయను ఉద్దేశించిందేనని నెటిజన్లు భావిస్తున్నారు. శివాజీతో పాటు కళ్యాణికి కూడా అనసూయ లీగల్ నోటీసులు పంపినట్లు ఈ పోస్టు ద్వారా అర్థమవుతోందని పలువురు కామెంట్స్ చేస్తున్నారు. ఈ వివాదం ఎటు దారి తీస్తుందో, కరాటే కళ్యాణి కూడా చట్టపరమైన చర్యలకు దిగుతుందా అనే అంశం ప్రస్తుతం టాలీవుడ్ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# కోట్ల రూపాయల వ్యాపారం ఇది..
## బలహీనతలకు చోటు ఉండదు




టాలీవుడ్‌లో విభిన్నమైన పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రగతి మరోసారి తన స్పష్టమైన అభిప్రాయాలతో చర్చనీయాంశమయ్యారు. నటనతో పాటు, క్రీడాకారిణిగా నిజ జీవితంలో వెయిట్ లిఫ్టింగ్‌లో పతకాలుసాధించిన ఆమె,తాజాగా ఓ ఇంటర్వ్యూలో సినిమా రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సంద ర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు ముఖ్యంగా కాస్టింగ్ ప్రక్రియ, నిర్మాతల ఆలోచనా విధానం, సినిమా వ్యాపార స్వరూపంపై దృష్టి సారించాయి. "సినిమా అనేది కేవలం ఒక కళ మాత్రమే కాదు... అది కోట్ల రూపాయల పెట్టుబడితోనడిచే భారీ వ్యాపారం"అని ప్రగతి స్పష్టం చేశారు. ఒక సినిమా కోసం నిర్మాతలు, దర్శకులు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారని... అలాంటి పరిస్థితుల్లో వారు వ్యక్తిగత అభిరుచులు లేదా భావోద్వేగాలకంటే సినిమా విజయం, లాభాలకే మొదటి ప్రాధాన్యం ఇస్తారని ప్రగతి తెలిపారు. నటీన టుల ఎంపికలో కూడా అదే విధానం ఉంటుందని చెప్పారు. "ఆ పాత్రకు ఎవరు సరిపోతారు? ఎవరి వల్ల సినిమాకు మార్కెట్ వస్తుంది? ఎవరి నటన సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుంది?" అనే అంశాలనే నిర్మాతలు, దర్శకులు చూస్తారని ఆమె వివరించారు. కేవలంవ్యక్తిగత కారణాల కోసం లేదా ఇతర ప్రయోజనాల కోసంసినిమాను పణంగాపెట్టే పరిస్థితి ఉండదని తేల్చి చెప్పారు. సినీ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటేఅందం ఒక్కటే సరిపో దని, దానికి తోడు నటన, క్రమశిక్షణ, ప్రొఫెషనలిజం చాలా అవసరమని ప్రగతి అన్నారు. కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టే నిర్మాతలు ఒక నటిని ఎంపిక చేసేటప్పుడు ఆమె సినిమాకు తీసుకువచ్చే విలువనే ముఖ్యంగా చూస్తారని చెప్పారు. మిగిలిన విషయాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వరని అన్నారు. కాస్టింగ్ కౌచ్ వంటి అంశాలపై తరచూ వినిపించే విమర్శల గురించి కూడా ప్రగతి మాట్లాడారు. కొందరు సినిమా అవకాశాల కోసం తప్పుడు మార్గాలు ఉంటాయని భావిస్తారని, కానీ ఒక స్థాయికి చేరుకున్న దర్శకులు, నిర్మాతలు మాత్రం సినిమా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరని అన్నారు. "ఒక్క తప్పుడు నిర్ణయం వల్ల కోట్ల పెట్టుబడి నష్టపోవచ్చు. అందుకే వారు చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటారు" అని ప్రగతి వ్యాఖ్యానించారు. పెద్ద హీరోలు, పేరున్న దర్శకులతో చేసే సినిమాల్లో ప్రతి నిమిషం చాలా కీలకమని, అటువంటి ప్రాజెక్టుల్లో వ్యక్తిగత కారణాల కోసం షూటింగ్ లేదా నాణ్యతను పక్కన పెట్టే అవకాశం లేదని ప్రగతి స్పష్టం చేశారు. సినిమా విజయమే అందరి లక్ష్యమని ఆమె అన్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215